


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 43 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 20 అక్టోబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-

## షిండేపై కూటమి చేతికి కొత్త అస్త్రం !



**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ కొత్త వివాదాలు తెర మీదకు వస్తున్నాయి. ఇప్పటికే మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఎన్డీఏ - ఇండియా కూటముల నేతల సీట్ల సర్దుబాటు పైన చర్చలు చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం పైన కసరత్తు ప్రారంభించారు. ఇదే సమయంలో సీఎం షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే ఆలయంలోని గర్భగుడి ప్రవేశం కొత్త వివాదంగా మారింది. షిండే కుమారుడి వివాదం మహారాష్ట్ర ముఖ్యమంత్రి షిండే కుమారుడు వివాదంలో చిక్కారు. శ్రీకాంత్ షిండే తమ కుటుంబ సభ్యులతో కలిసి **మిగతా 2లో..**

## జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌కు మరోసారి రాష్ట్ర హోదా దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సారథ్యంలో కొత్తగా కొలువుదీరిన నేషనల్ కాన్ఫరెన్స్ సంకీర్ణ కూటమి ప్రభుత్వం రూపొందించిన తీర్మానానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా దీన్ని యధాతథంగా ఆమోదించారు. దీనితో జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాల్సిన అంశం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వచ్చినట్టయింది. దీనిపై- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యలో కేంద్రంలో **మిగతా 2లో..**





## రాజధాని అమరావతికి

# మళ్లీ ప్రాణప్రతిష్ట



- అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు
- కానీ రూ.లక్ష కోట్లవుతాయని పదేపదే గత పాలకుల అబద్ధాలు.
- రాష్ట్రాభివృద్ధి కోసమే విజన్ 2047
- 420లకు నా విజన్ అర్థంకాదు
- విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం
- కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటుతో అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అమరావతిలో రాజధాని పున:నిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :**
'అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ట చేశాం. వారసత్వంగా వచ్చిన భూములను భవిష్యత్ తరాల కోసం ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు, అమరావతి నిర్మాణం కోసం నేను ఒక్క పిలుపిస్తే 34,241 ఎకరాలను 29,881 మంది రైతులు ఇచ్చారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత మనదే. రాష్ట్రం కోసం రైతులు భూములు ఇస్తే, గడిచిన ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు **మిగతా 2లో..**

## జనం కోసం

# జనసేన

### ప్రజల కోసం పనిచేస్తాం
### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
ప్రజలు మాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని, అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలకు సేవ చేసే విషయంలో గతంలో వైసీపీ నాయకులు నిర్లక్ష్యం చేశారని, మా కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజల విషయంలో నిర్లక్షం చెయ్యమని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేనలో ఇతర పార్టీల నాయకులు చేరడం వలన మాకు విశ్వాసాన్ని మరింత పెంచాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో ముద్రగడ క్రాంతి, గుంటూరు నగరానికి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు, జగ్గయ్యపేటకు **మిగతా 2లో..**

## వైసీపీ ముఖ్య నేతపై ఈడీ గురి



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కార్యాలయం నివాసంలో ఈడీ సోదాలు జరుగుతున్నాయి. ఎంవీవీ పలు సినిమాలకు నిర్మాతగానూ వ్యవహరించారు. భూ ఆక్రమణ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంవీవీతో పాటుగా ఆయన సన్నిహితుల నివాసాల్లోనూ సోదాలు జరుగుతున్నాయి. విశాఖపట్నం పరిధిలో నమోదు చేసిన కేసులు ఆధారంగా ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలిసింది. మాజీ ఎంపీ ఎంవీవీ కార్యాలయాల్లో ఈడీ సోదాలు జరుగుతున్నాయి. సత్యానారాయణ నివాసంతో పాటుగా మధురవాడలోని కార్యాలయంలోనూ సోదాలు చేస్తున్నారు. ఎంవీవీతో పాటుగా ఆడిటర్ వెంకటేశ్వరరావు **మిగతా 2లో..**

## శాటిలైట్ టెర్మినల్‌గా చర్లపల్లి



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలంగాణలో రూ. 1830 కోట్లతో 38 రైల్వే స్టేషన్ల అభివృద్ధి: భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధితో ఒక భారీ పరివర్తన దిశగా పురోగమి స్తుంది. "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏబీఎస్ఎస్) కింద ఆధునిక ప్రయాణీకులకు సౌకర్యాలను అందించడానికి, ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 38 రైల్వే స్టేషన్‌లు, 430 కోట్ల వ్యయంతో శాటిలైట్ టెర్మినల్‌గా అభివృద్ధి చెందుతున్న చర్లపల్లి రైల్వే స్టేషన్‌తో సహా రైల్వే స్టేషన్‌లు తిరిగి అభివృద్ధి చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023, ఫిబ్రవరి, 2024లో **మిగతా 2లో..**

## రాజమండ్రిలో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించిన కీర్తిలాల్స్




4

### కూటమి ప్రభుత్వం స్కాంలో

## నిండా మునిగారు

### వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. విజయనగరం జిల్లా గుర్ల మండలంలో అతిసార ప్రబలిన ఘటనలో **మిగతా 2లో..**

### ఎలిమెంటరీ స్కూలును సందర్శించిన

## ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

### నెహ్రూబజార్ ప్రాంతీయ గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ





**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**
విశాఖపట్నం నెహ్రూ బజార్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలను రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేష్... కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఎబిసిడి లు, రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేష్ ఫోటో దిగారు.



**గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ :**
అంతకుముందు నెహ్రూ బజార్ ప్రాంతీయ గ్రంథాలయాన్ని మంత్రి లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేష్ పలు కీలక నిర్ణయాలు తీసు కున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు.

(మొదటిపేజీ తరువాయి)

# షిండేపై కూటమి చేతికి కొత్త అస్త్రం !

ఉజ్జెని నగరంలో ఉన్న మహాకాళేశ్వర దేవాలయంలో అక్కడి నిబంధనలను వ్యతిరేకంగా గర్భగుడిలో ప్రవేశించారు. అక్కడ ఎవరికీ గర్భగుడిలోకి ప్రవేశం ఉండదు. కానీ, సీఎం షిండే కుమారుడు శ్రీకాంత్ షిండే సతీ సమేతంగా గర్భగుడిలోకి ప్రవేశించారు.ఎంపీ అయిన శ్రీకాంత్ షిండే తన భార్య, ఇద్దరు పిల్లలతో మహాకాళేశ్వర ఆలయం గర్భగుడిలో ప్రవేశించి ప్రత్యేక పూజలు చేశారు. దీని పైన ఇప్పుడు ఇండియా కూటమి నేతలు ఆయన్ను టార్గెట్ చేసారు. దాదాపు ఏడాది కాలంలో మహాకాలేశ్వర ఆలయంలోని గర్భగుడి లో నిషేధం అమలవుతోంది. నిషేధం ఉండగా గర్భగుడిలోకి శ్రీకాంత్ షిండేను ఎలా అనుమతిస్తారని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ద్వాదశ జ్యోతిర్లాంగాల్లో ఒకటిగా మహాకాలేశ్వర ఆలయం ఉంది. నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శనం కోసం వస్తూ ఉంటారు. వారిని నచ్చదు ఈ వివాదం పైన కమిటీ ఛైర్మన్ గా వ్యవహరించే ఉజ్జెని కలెక్టర్ నీరజ్ కుమార్ సింగ్ స్పందించారు. గర్భగుడిలోకి ఎవరికీ ప్రవేశం లేదన్నారు. అనుమతి లేకుండా ఎంపీ లోపలకు వెళ్లారని చెప్పారు. దీని పైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు వెల్లడించారు.

# జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కార్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది దేశవ్యాప్తంగా చర్చనీయాంశమౌతోంది. నిజానికి- జమ్మూ కాశ్మీర్‌కు గతంలో ఉన్న రాష్ట్ర హోదాను తొలగించింది ఎన్డీఏ ప్రభుత్వమే. స్వయం ప్రతిపత్తి గల రాష్ట్రంగా గుర్తించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని 2019 ఆగస్టులో రద్దు చేసింది కేంద్రం. ఆ రాష్ట్రాన్ని విభజించింది. జమ్మూ కాశ్మీర్, లధక్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. దీనికి సంబంధించిన బిల్లును అప్పట్లో పార్లమెంట్ ఉభయసభలు ఆమోదించాయి. ఇప్పుడు మళ్లీ ఈ డిమాండ్ తెర మీదికి వచ్చింది. తాము అధికారంలోకి వస్తే జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామంటూ నేషనల్ కాన్ఫరెన్స్, దాని మిత్రపక్షం కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. అటు బీజేపీ సైతం దీనిపై సానుకూలంగానే వ్యవహరించింది ఎన్నికల ప్రచార సమయంలో. దీనికి అనుగుణంగానే ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తొలి మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీర్మానం చేశారు.

# మళ్లీ ప్రాణప్రతిష్ట

పెట్టింది. రాణీరుద్రమ దేవిలా మహిళలు పోరాడారు. మీరు పడ్డ కష్టాలు చూశాను. నేను కూడా జోలెపట్టి మీ కోసం పోరాడాను. అమరావతి రైతులను గత ప్రభుత్వం అడుగడుగునా అణగదొక్కింది. న్యాయస్థానం నుంచి దేవస్థానం కార్యక్రమం చేపడితే అన్నం తిన్నివ్వలేదు. అడగడుగునా వేధించారు. ఈ పవిత్రమైన పుణ్యభూమిని శక్తి కాపాడింది. నాడు సాక్షాత్తు ప్రధాన మంత్రితో శంకుస్థాపన చేశాం. అన్ని దేవాలయాల నుంచి పవిత్ర జలాలు, మట్టి తెచ్చి ఇక్కడ శంకుస్థాపన చేసి పునీతం చేశాం. ఎంతమంది రాక్షసులు వచ్చినా అమరావతిని కాపాడిన చరిత్ర రైతులదే' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధానిలో నిర్మాణ పనులు ముఖ్యమంత్రి శనివారం పున:ప్రారంభించారు. రాయపూడి వద్ద జీ ప్లస్ 7 విధానంలో నిర్మించ తలపెట్టిన సీఆర్డీయే కార్యాలయం గత ప్రభుత్వంలో నిలిచిపోయింది. దాని నిర్మాణ పూర్తి చేసేందుకు పనులు ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ

**ఆర్థిక రాజధానిగా విశాఖ...కర్నూలులో హైకోర్ట్ బెంచ్**

రాష్ట్ర విభజన సమయంలో కనీసం మనకు రాజధాని కూడా లేదు. ఈ ఆఫీస్ ను సెక్రటేరియట్ గా భావించి పని చేశాం. కొత్తం రాష్ట్రం అనేక సమస్యలు ఉన్నాయి...16 శాతం లోటు బడ్జెట్ తో పాలన ప్రారంభించాం. ఉద్యోగులను కూడా హైదరాబాద్ నుండి రెండేళ్లలోనే అమరావతికి తీసుకొచ్చాం. రాళ్లు రప్పలున్న హైదరాబాద్ ప్రాంతంలో సైబరాబాద్ నగరాన్ని నిర్మించాం. దేశంలోనే నెంబర్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం. ఎవరూ ఊహించని రోజుల్లోనే 8 లైన్ల ఔటర్ రింగ్ రోడ్ నిర్మించాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5 వేల ఎకరాలు ఇస్తామంటే విమర్శించారు. ఈనాటి కోసం కాదు భవిష్యత్ కోసమని ఆలోచించాం. ఇప్పుడు అమరావతిలో రూ.160 కోట్లతో జీ ప్లస్ 7 భవనం నిర్మిస్తున్నాం. 121వ రోజున ఈ భవనాన్ని ప్రారంబిస్తాం. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని... రాష్ట్రంలో ప్రతిచోటా చెప్పా. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని చెప్పాను. అమరావతే రాజధాని అని విశాఖ, కర్నూలు వాసులతో ఒప్పించాను. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. ఇటీవల మేం మళ్ళీ అధికారంలోకి వచ్చేసరికి అప్పులు తప్ప ఏమీ కనిపించలేదు. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలి. రైతులకు కౌలు పెండింగ్ నిధులు 170 కోట్లు ఇచ్చాం...రూ.225 కోట్లు త్వరలో ఇస్తాం. భూమిలేని వ్యవసాయ కూలీలకు పెన్షన్ అందిస్తున్నాం.' అని అన్నారు.

**లక్ష కోట్లు ఖర్చు అంటూ తప్పుడు ప్రచారం :**

'రాజధాని నిర్మాణానికి రూ.లక్ష కోట్లు అవుతాయని.. తమవద్ద డబ్బులేదని ఐదేళ్లపాటు కాలయాపన చేశారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ మోడల్ సిటీ అని గతంలోనే చెప్పా. హైదరాబాద్ లో కూడా డబ్బులు ఖర్చు పెట్టలేదు...భూమి ఇచ్చి నీళ్లు ఇచ్చాం. దీంతో అక్కడ సంపద సృష్టి జరిగింది. ప్రభుత్వ డబ్బు అవసరం లేకుండా అమరావతి అభివృద్ధి చేస్తాం. ఉపాధికి కేంద్రం...పేద ప్రజలకు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి అమరావతి గని లాంటిది. అలాంటి అమరావతిని పట్టుకుని స్మశానం, ఎడారి, మునిగిపోయిందని మాట్లాడుతున్నారు. చెన్నై, హైదరాబాద్ నీళ్లొచ్చాయి. జగన్ కట్టుకున్న యలహంక ప్యాలెస్ లోకి నీళ్ల వచ్చాయి. ఒకరు చెడిపోవాలని కోరుకుంటే భగవంతుడు కూడా క్షమించడు. అమరావతికి ఎంతో పవిత్రత ఉంది..ఇది దేవతల రాజధాని. కొత్త రాజధానికి అమరావతి పేరు బాగుంటుందని ఆనాడు రామోజీరావు చెప్పారు. అమరావతికి విట్, ఎస్ ఆర్ ఎం, అమృత్ వర్సిటీలు వచ్చాయి. ఎక్స్ఎల్ఆర్ఐ యూనివర్సిటీ కూడా వస్తుంది. లా స్కూలు కూడా ఏర్పాటవుతుంది. దేశంలో టాప్-10 విద్యాసంస్థల బ్రాంచ్ లు ఇక్కడికి రావాలి. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, అమరావతి మీదుగా బుల్లెట్ రైలు కావాలని కేంద్రాన్ని అడిగా. అమరావతికి రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. అనుకున్న సమయంలోగా పనులన్నీ పూర్తి చేయాలని కోరుతున్నా. అమరావతిలో నిర్మాణ పనులు జెడ్ స్పీడ్ గా జరుగుతున్నాయి. అమరావతిలో గ్రీన్ ఎనర్జీ మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. ఈవీ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. వాకింగ్ ట్రాక్, సైకిలింగ్ ట్రాక్ లు ఏర్పాటు చేస్తాం. రాజధానిలో తలపెట్టిన పనులన్నీ మూడేళ్లలో పూర్తి కావాలి. ప్రజలు గెలవాలి...రాష్ట్రం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చా. మరో రెండువారాల్లో పోలవరం పనులు పునఃప్రారంభం అవుతాయి. గత పాలకులు రోడ్లు కూడా తవ్వేశారు.' అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సుందర నగరంగా అమరావతి నిర్మాణం :**

'వంశధార, గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. 1631 రోజులు పాటు రాజధానిని కాపాడుకోవడం కోసం రైతులు ఉద్యమం చేశారు. విధ్వంసం పోయింది...నిర్మాణం ప్రారంభమైంది. విధ్వంసం శాశ్వతం కాదు...అరాచకం శాశ్వతం కాదు...మనం చేసే మంచి పనులే శాశ్వతం. దేశ చరిత్రలో అమరావతి ఒక్కటే సుందరంగా ఉంటుంది. గత పాలకులు చేసిన విధ్వంసంతో నిలిచిన పనుల వల్ల రూ.7 వేల కోట్లు అదనంగా భారం పడుతోంది. రూ.52 వేల కోట్లతో పనులు ప్రారంభిస్తాం. కేంద్రం రూ.15 వేల కోట్లు అందించేందుకు ముందుకొచ్చింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆల్ ఇండియా అధికారులు, న్యాయమూర్తుల కోసం రెసిడెన్షియల్ టవర్స్ పూర్తి చేస్తాం. అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి చేస్తాం. 8,603 కి.మీ సీఆర్డీయే, 217 చ.కిమీ పరిధిలో రాజధాని ఉంటుంది. 16.9 చ.కి పరిధిలో కోర్ కేపిటల్ ఉంటుంది. ఇదంతా అభివృద్ధి చేసేందుకు అమరావతి ప్రాంతంలో 183 కి.మీ.తో ఓఆర్ఆర్ వస్తుంది. దేశంలో ఏపీ నెంబర్ వన్ గా ఉండాలన్నది నా కల. కష్టాలు చూసి పారిపోయేవాడిని కాదు. రాష్ట్రంలో అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నాం. ఇందులో అమరావతిని ప్రారంభించాం. పోలవరం 72 శాతం పూర్తి చేస్తే...వాళ్లొచ్చాక డయాఫ్రం వాల్ దెబ్బతీశారు. గోదావరి, కృష్ణా, పెన్నా నదులను అనుసంధానం చేస్తాం. రాష్ట్ర భవిష్యత్తుకు 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. 2000 సంవత్సరం కంటే ముందు విజన్ 2020 అంటే ఎగతాళి చేసి 420 అన్నారు. కానీ విమర్శించిన వాళ్లే 420 లు అయ్యారు. నా విజన్ ఏంటో 420 లకు అర్థం కాదు...తెలీదు. ప్రపంచంలోనే తెలుగువారు అగ్రగామిగా ఉండాలన్నది నా ధ్యేయం. మీ ఆదాయాలు పెంచుతాం. ప్రతి ఇంటి నుండి ఒక పారిశ్రామిక వేత్త రావాలి. ఒకప్పుడు థింక్ గ్లోబల్...యాక్ట్ లోకల్....ఇప్పుడు థింగ్ గ్లోబల్...యాక్ట్ గ్లోబల్ గా ఉండాలి. గత ఐదేళ్లు ఏ రాక్షసుడు ఎప్పుడు వస్తాడో తెలియక ప్రజలు భయంతో బతికారు, కానీ ఇప్పుడు ప్రజలు స్వేచ్ఛగా, ఆనందంగా ఉన్నారు. ప్రజలు ఇచ్చిన గెలుపుతో రాష్ట్ర పరపతి పెరిగింది. టీడీపీ, జనసే, బీజేపీ కలిసి పోటీ చేశాయి...మేం ఆలోచించింది కేవలం రాష్ట్రాన్ని పరిరక్షించుకోవాలని. రాష్ట్ర భవిష్యత్తు కాపాడుకోవాలని నిర్ణయం తీసుకున్నాం. నా రాజకీయ జీవితంలో చూడని విజయాన్ని ప్రజలు ఇచ్చారు. రాష్ట్రం నుండి భూతం పోయిందని ఏమరపాటుగా ఉండకుండా ఆ భూతాన్ని శాశ్వతంగా దూరం చేయాలి.' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# 2027లోనే జమిలీ ఎన్నికలు

## కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..?



**న్యూఢిల్లీ :** భారతదేశం మొత్తం ఒకేసారి 2027 ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు (జమిలీ) నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.జమిలీ ఎన్నికలకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ గారి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు.కమిటీ కూడా పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి తన నివేదికను కేంద్ర ప్రభుత్వంకు అందజేసింది. జమిలి ఎన్నికలు జరగాలి అంటే రాజ్యాంగంలో 5 ఆర్టికల్స్(ఆర్టికల్ 83,85,172,174,356) లు రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా చేయాలని సూచించింది. ఈ బిల్లు ఆమోదం పొందాలంటే లోక్ సభ,రాజ్య సభ లో 67% మంది సపోర్ట్ చెయ్యాలి ,14 రాష్ట్ర అసెంబ్లీలు మద్దతి ఇవ్వాల్సి ఉంటుంది. అలా మద్దతు ఇస్తే బిల్లు ఆమోదం పొంది జమిలి ఎన్నికలు సాధ్యం అవుతాయి. ఈ బిల్లు 2024 ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది.ఈ బిల్లుకు పార్లమెంట్ లో మద్దతు లభిస్తే 2027 ఫిబ్రవరిలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలతో పాటు దేశం మొత్తం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుంది. ఈ ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత మున్సిపల్,గ్రామ పంచాయితి ఎన్నికలు నిర్వహిస్తుంది. దేశం మొత్తం పరిపాలన సౌలభ్యం కొరకు ఈ జమిలి ఎన్నికలు జరపనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద ఘోషి తెలిపారు. అయితే ఏపీ, ఒడిస్సా వంటి రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు 2029 వరకు పాలించే హక్కు ఉంది. రెండేళ్ల పరిపాలనను రద్దు చేసుకుని ఎన్నికలు వెళ్తాయా అన్నది ఇక్కడ అసలు ప్రశ్న. మెజార్టీ రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలో ఉండటం, అటు ప్రధాన ప్రతిపక్షం అయిన కాంగ్రెస్ పార్టీ సైతం జమిలి ఎన్నికలకు సై అనడంతో , దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు సాధ్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అన్నీ అనుకున్నట్టు జరిగితే 2027లోనే జమిలి ఎన్నికలు నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

# జనం కోసం జనసేన

చెందిన నలుగురు మున్సిపల్ కౌన్సిలర్లు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అందరికీ జనసేన కండువాలు కప్పిన పవన్ కల్యాణ్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గుడివాడ ప్రాంతంలో తాగునీటి సమస్య ఉందని మా దృష్టికి వచ్చిన వెంటనే చర్యలలు చేపట్టాలని, నిధులు మంజూరు చేశామని, నీటి పరీక్షలు నిర్వహించామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి కూటమి కుటుంబ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. %ుణ%: శ్రీవారి భక్తులు, ఎమ్మెల్యేలకు గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు పంచాయతీరాజ్ శాఖలో అవినీతి అనే పదానికి చోటు లేకుండా చేస్తామని, అధికారులు ఎవరైనా లంచం అని అడిగితే వారిని ఇంటికి పంపిస్తామని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని, గతంలో పంచాయితీరాజ్ శాఖలో ఎన్నడు లేని విధంగా పని చేస్తుందని, ప్రజలు కూడా పూర్తిగా సహకరిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ ల్యాళ్యాణ్ అన్నారు. అవినీతికి ఆస్కారమే లేకుండా పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు చేశామని పవన్ కల్యాణ్ చెప్పారు. కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు సిఫారసు చేసినా వాటిని మరోసారి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పంచాయతీరాజ్ శాఖలో బదిలీలు జరిగాయని పవన్ కల్యాణ్ చెప్పారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాలని వస్తే వాళ్ల దగ్గర లంచాలు అడిగితే అలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో లంచం అనే పదాలకి చోటు లేకుండా చేస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. జనసేన పార్టీ పైన నమ్మకంతోనే ఇతర పార్టీలోని నాయకులు వచ్చి చేరుతున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

# వైసీపీ ముఖ్య నేతపై ఈడీ గురి

గద్దె బ్రహ్మజీ నివాసాలు, కార్యాలయాల్లోనూ ఈడీ సోదాలను నిర్వహిస్తుంది. మొత్తం ఐదు చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహిస్తుంది. ఎంవీవీ సత్యనారాయణపై మోసం, కుట్ర, ఫోర్జరీ వంటి ఆరోపణలతో కేసు నమోదయింది. వీటిల్లో ఇప్పటికే ఎంవీవీ హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఎంవీవీకి ఆడిటర్ గా వ్యవహరిస్తున్న జీవీ నివాసంలోనూ సోదాలు జరుగుతున్నాయి. హయగ్రీవా ఇన్‌ఫ్రాటెక్, కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మధురవాడ భూమి కొనుగోలు కేసులో ఈడీ సోదాలు చేస్తుందని తెలుస్తోంది. దాదాపుగా రూ.12.5 కోట్ల లావాదేవీల వ్యవహారంలో ఎంవీవీపై ఈడీ కేసు నమోదు అయింది. ఎంవీవీ పలు తెలుగు సినిమాలను నిర్మించారు. గీతాంజలి, అభినేత్రి, నీవెవరు వంటి సినిమాలను ఎంవీవీ నిర్మించారు. కాగా, 2006-2008 మధ్య జరిగిన లావాదేవీలపై ఈడీ కేసు నమోదు అయింది.

భూ కేసుల్లో :

విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ బిల్డర్. ఫోర్జరీ చేసి విక్రయ పత్రాలను కూడా తయారు చేశారని ఆరోపణలున్నాయి. హయగ్రీవ కనస్ట్రక్షన్స్ విశాఖ పరిధిలో వృద్ధాశ్రమం, అనాధాశ్రమాన్ని నిర్మించడానికి 2008లో ప్రభుత్వం నుంచి 12.51 ఎకరాలను అప్పట్లో మార్కెట్ రేటుకు కొనుగోలు చేసింది. ఈ స్థలానికి సంబంధించి తరువాతి కాలంలో అనేక ఫిర్యాదులు వచ్చాయి. కాగా, 2019లో విశాఖ నుంచి ఎంవీవీ వైసీపీ ఎంపీగా గెలిచారు. తాజా ఎన్నికల్లో విశాఖ తూర్పు నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఈడీ సోదాల గురించి అధికారికంగా ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఏం గుర్తించారనేది వెల్లడించాల్సి ఉంది. సోదాలు చేస్తున్నారు. ఎంవీవీతో పాటుగా ఆడిటర్ వెంకటేశ్వరరావు, గద్దె బ్రహ్మజీ నివాసాలు, కార్యాలయాల్లోనూ ఈడీ సోదాలను నిర్వహిస్తుంది. మొత్తం ఐదు చోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహిస్తుంది. ఎంవీవీ సత్యనారాయణపై మోసం, కుట్ర, ఫోర్జరీ వంటి ఆరోపణలతో కేసు నమోదయింది. వీటిల్లో ఇప్పటికే ఎంవీవీ హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఎంవీవీకి ఆడిటర్ గా వ్యవహరిస్తున్న జీవీ నివాసంలోనూ సోదాలు జరుగుతున్నాయి. హయగ్రీవా ఇన్‌ఫ్రాటెక్, కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాల్లో ఈడీ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. మధురవాడ భూమి కొనుగోలు కేసులో ఈడీ సోదాలు చేస్తుందని తెలుస్తోంది. దాదాపుగా రూ.12.5 కోట్ల లావాదేవీల వ్యవహారంలో ఎంవీవీపై ఈడీ కేసు నమోదు అయింది. ఎంవీవీ పలు తెలుగు సినిమాలను నిర్మించారు. గీతాంజలి, అభినేత్రి, నీవెవరు వంటి సినిమాలను ఎంవీవీ నిర్మించారు. కాగా, 2006-2008 మధ్య జరిగిన లావాదేవీలపై ఈడీ కేసు నమోదు అయింది.

భూ కేసుల్లో :

విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ బిల్డర్. ఫోర్జరీ చేసి విక్రయ పత్రాలను కూడా తయారు చేశారని ఆరోపణలున్నాయి. హయగ్రీవ కనస్ట్రక్షన్స్ విశాఖ పరిధిలో వృద్ధాశ్రమం, అనాధాశ్రమాన్ని నిర్మించడానికి 2008లో ప్రభుత్వం నుంచి 12.51 ఎకరాలను అప్పట్లో మార్కెట్ రేటుకు కొనుగోలు చేసింది. ఈ స్థలానికి సంబంధించి తరువాతి కాలంలో అనేక ఫిర్యాదులు వచ్చాయి. కాగా, 2019లో విశాఖ నుంచి ఎంవీవీ వైసీపీ ఎంపీగా గెలిచారు. తాజా ఎన్నికల్లో విశాఖ తూర్పు నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఈడీ సోదాల గురించి అధికారికంగా ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఏం గుర్తించారనేది వెల్లడించాల్సి ఉంది.

# సోమేశ్వరం గ్రామంలో పల్లెపండగతో గ్రామ అభివృద్ధి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామాలలో అభివృద్ధి లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన పేర్కొన్నారు. మండలం సోమేశ్వరం గ్రామంలో పల్లె పండుగ సందర్భంగా పిల్లి వెంకటరమణకు చెందిన గోకులం షెడ్ కు ఎంపిడిఓ కీర్తి స్పందన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎలిమెంటరీ మెయిన్ పాఠశాల వద్ద నూతనంగా ఆర్వో ప్లాంట్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అమలాపురం పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు వై ఆర్ కే పరమహంస మాట్లాడుతూ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కృషితో 9 గోకులం షెడ్లు శాంక్షన్ అయినట్లు తెలియజేసారు.అందుకు అయ్యే ఖర్చు సుమారు 17 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు అన్నారు. అలాగే ఆర్వో ప్లాంట్ కు సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ చైతన్య కుమారి,ఎన్ఆర్జిఎస్ ఏపీవో జనసేన నాయకులు శాఖ కోటేశ్వరరావు,బిజెపి నాయకులు శాఖ దుర్గాప్రసాద్,టిడిపి నాయకులు గుత్తుల శ్రీనివాస్,శాఖ శ్రీనివాస్, కనకల అప్పారావు, కడియాల వెంకటరమణ, అమ్మవరపు సత్యనారాయణ మరియు పంచాయతీ సెక్రెటరీ వెంకటరత్నం,సచివాలయ సెక్రెటరీ వెంకటలక్ష్మి, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్,ఆశా వర్కర్స్,డ్వాక్రా యానిమేటర్స్,వీఆర్వో రాజు సుజాత పాల్గొన్నారు.

# శాటిలైట్ టెర్మినల్‌గా చర్లపల్లి

తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. వాటితో పాటుగా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనుల్లో ప్రధానమైన పునరాభివృద్ధితో పాటు, ప్రస్తుతం ఉన్న ఇతర రైలు టెర్మినల్స్‌లో కూడా రద్దీని తగ్గించడానికి చర్లపల్లి శాటిలైట్ టెర్మినల్ అభివృద్ధిని చేపట్టబడింది. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని ఊహించడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా, రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది. స్టేషనుకు దారి తీసే రోడ్లను వెడల్పు చేయడం ద్వారా రాకపోకలను సులభతరం చేయడం సరైన రీతిలో రూపొందించబడిన సైనేజీలు, పాదచారుల కోసం ప్రత్యేక మార్గాలు, సరైన పార్కింగ్ ప్రదేశం, మెరుగుపరచబడిన లైటింగ్ మొదలైనవి. స్టేషను ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ల్యాండ్ స్కేపింగ్. రైలు వినియోగదారులకు ఆహ్లాదకర అనుభూతిని చేకూర్చేందుకు స్థానిక కళలు, సంస్కృతికి ప్రాధాన్యతనివ్వడం. "వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్" పథకం కింద స్టాళ్లను ఏర్పాటు చేయడం. సాధ్యాసాధ్యాలకు అనుగుణంగా స్టేషన్ భవనం, ప్రాంగణానికి రెండవ ప్రవేశాన్ని ఏర్పాటు చేయడం. ఎక్కువ ఎత్తున్న ప్లాట్ఫారంల నిర్మాణం, సరిపడే విధమైన షెల్టర్ల నిర్మాణం. మరింత నాణ్యత గల పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్, ఎల్ఈడి స్టేషన్ నేమ్ బోర్డులు, వెయిటింగ్ హాళ్లకు అభివృద్ధి పనులు, వినియోగదారుల కోసం సైనేజీలు మొదలైనవి ఏర్పాటు. స్టేషన్లను 'సిటీ కేంద్రాలు 'గా అభివృద్ధి చేయడం. నగరానికి రెండు వైపుల అనుసంధానం. స్టేషన్ భవనాల అభివృద్ధి/పునరాభివృద్ధి. చక్కగా డిజైన్ చేయబడిన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటు . ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు చక్కగా రూపొందించబడిన ట్రాఫిక్ సర్క్యులేషన్, ఇంటర్-మోడల్ ఇంటిగ్రేషన్. మాస్టర్ ప్లాన్‌లకు అనుగుణంగా తగిన ప్రోత్సాహ అభివృద్ధిని అందించడం.

# నిండా మునిగారు

11 మంది మరణించడం పట్ల ఆయన దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హాయంలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆరోపించారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ- విజయనగరం జిల్లాలో సంభవించిన అతిసార మరణాలేనని అన్నారు. 11 మంది మరణించినా, వందల సంఖ్యలో బాధితులు ఉన్నా చంద్రబాబు ప్రభుత్వం నిద్ర వీడట్లేదంటూ జగన్ మండి పడ్డారు. గుర్ల మండలానికి సమీపంలోనే విజయనగరం, విశాఖపట్నంల్లో మంచి ఆసుపత్రులు ఉన్నప్పటికీ స్థానిక పాఠశాలలో బెంచీల మీద అతిసారా బాధితులకు చికిత్స అందించడం దారుణమని ధ్వజమెత్తారు. నాణ్యమైన అత్యవసర వైద్యాన్ని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, లిక్కర్, ఇసుక స్కాంలల్లో నిండా మునిగిపోయిన ప్రభుత్వ పెద్దలు ప్రజల కష్టాలను గాలికి వదిలేశారంటూ జగన్ విమర్శించారు. ఇప్పటికే 104, 108 వ్యవస్థలు దెబ్బతిన్నాయని, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత సిబ్బందికి సరిగ్గా జీతాలు కూడా అందట్లేదని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ నిర్వీర్యం అయిపోయిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 1,800 కోట్ల రూపాయల బకాయిలు గత మార్చి నుంచి పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ఆరోగ్య ఆసరాను పూర్తిగా ఎత్తివేశారని, జీరో వేకెన్సీ పాలసీకి మంగళం పాడారని విమర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పెషలిస్టు డాక్టర్లను తీసివేశారని, విలేజ్ క్లినిక్స్, పీహెచ్‌సీలను నాశనం చేశారని అన్నారు. చంద్రబాబు పాలనలో ఫ్యామిలీ డాక్టర్ ఊసే లేకుండా పోయిందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాడు-నేడు పనులు నిలిచిపోయాయని, కొత్త మెడికల్ కాలేజీలను అస్తవ్యస్తం చేశారని, కుంభకోణాలకు పాల్పడుతూ వాటిని అమ్మడానికి ప్రభుత్వ పెద్దలు సిద్ధమౌతున్నారని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీలను తన వారికి కట్టబెట్టడానికి చంద్రబాబు వాటిని ప్రైవేటుపరం చేస్తోన్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం చేస్తున్న తప్పులు ప్రజల ప్రాణాల మీదకు వస్తోన్నాయని అన్నారు. ఇప్పటికైనా తక్షణ చర్యలు తీసుకోవాలని, డయేరియా బాధిత గ్రామాల్లో నాణ్యమైన వైద్యం, మంచినీటి వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జగన్ డిమాండ్ చేశారు.



న్యాయం జరగడంలేదని పోలీసుల ముందే పెట్రోల్ పోసుకొని

## ఆత్మహత్యాయత్నం చేసుకున్న వ్యక్తి మృతి

**వరంగల్, విశ్వంవాయిస్ న్యూస్** ఆత్మహత్యాయత్నం చేసుకునే ముందు పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్ లే.. నా చావుకు కారణం అంటూ సెల్ఫీ వీడియో వరంగల్ - పాలకుర్తి పోలీస్ స్టేషన్ ముందు శుక్రవారం ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన లకావత్ శ్రీను మృతి. భారీగా పోలీస్ స్టేషన్ ముట్టడికి గిరిజన సంఘాల ప్లాన్ ఈ లోపే.. ఎస్సై సాయి ప్రసన్న కుమార్ ను డిస్మిస్ చేయాలనే యోచనలో వరంగల్ పోలీసు కమిషనర్.. అత్యుత్సాహం ప్రదర్శించి కొట్టిన సిబ్బందిపై.. సీఐ మహేందర్ రెడ్డి పై శాఖ పరమైన చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.



## టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు దౌర్జన్యం

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్** కొత్త వైన్ షాపుల కోసం ఇటీవల నిర్వహించిన డ్రాలో కాకినాడ నగరం, సంజయ్ నగర్ లో ఒక వైన్ షాపును తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తులు డ్రాలో దక్కించుకున్నారు, దీంతో కొత్త షాప్ ఏర్పాటు కోసం పిడుగులమ్మ తల్లి ఆలయం సమీపంలో గల స్థలాన్ని యజమాని అయిన ఫైండా సత్య శ్రీరామ్ తో రెండేళ్ల కాల పరిమితికి ఈనెల 18న షాపు దక్కించుకున్న వ్యక్తులు లీజు అగ్రిమెంట్ చేయించుకున్నారు. అయితే శనివారం కొత్త వైన్ షాప్ ఏర్పాటు కోసం షాపు యజమానులు పనులు చేయిస్తుండగా కాకినాడ సిటీ టిడిపి అధ్యక్షులు మల్లిపూడి వీరు తన అనుచరులతో వచ్చి షాపు ఖాళీ చేయాలని దౌర్జన్యం చేశాడు. సంబంధిత స్థలంలో తమ మనుషులు షాపు పెడతారని, మీరు వెంటనే కాళీ చేసి వెళ్లిపోవాలని హుకుం జారీ చేశాడు.

# ఎడిటర్ వాయిస్

EDITORIAL

## నోబెల్ బహుమతులు

2024 సంవత్సరానికిగానూ ఆరు విభాగాల్లోనూ పురస్కారాలను ప్రకటించటం గత వారంలో పూర్తయింది. భౌతిక, రసాయన, వైద్య, ఆర్థిక శాస్త్రాల్లో గొప్ప ఆవిష్కరణలు, సిద్ధాంతీకరణ చేసిన శాస్త్ర వేత్తలకు పురస్కారాలను ప్రకటించటంతో పాటు ఆయా రంగాల్లో వారు చేసిన కృషిని నోబెల్ పురస్కారాల కమిటీ ఘనంగా ప్రశంసించింది. సాహిత్యరంగంలో దక్షిణ కొరియా రచయిత్రి యాభై మూడేళ్ల హాన్ కాంగ్ ఈసారి నోబెల్ పురస్కారం పొందారు. ప్రపంచశాంతికి, నిరాయుధీకరణకు దాదాపు డెబ్బరు ఏళ్లుగా నిర్విరామ కృషి చేస్తున్న జపాన్‌కు చెందిన నిహాన్ హిడాంకియో సంస్థకు ఈ ఏడాది శాంతి బహుమతి లభించింది. ఈ అత్యున్నత పురస్కారాల ప్రధాన ఉద్దేశం కేవలం విజేతల పేరుప్రఖ్యాతులను చాటటం, పెద్దఎత్తున నగదు ప్రదానం చేయడం మాత్రమే కాదుబీ అంతకుమించి ప్రపంచ మానవాళిలో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన ఆవిష్కరణల పట్ల అనురక్తిని కలిగించటంబీ ప్రపంచం మొత్తం సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో విలసిల్లేలా ఆలోచనకు, ఆచరణకు పురిగొల్పడం కూడా! మానవాళి వైజ్ఞానికంగా పురోగమించడం ద్వారానే సకల సమస్యల నుంచి, సంక్షోభాల నుంచి బయటపడడం సాధ్యమవుతుంది. భౌతిక, రసాయన, వైద్య విభాగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు ప్రపంచాభివృద్ధికి చోదకశక్తిగా నిలిచాయి. అయితే, ఆయా ఆవిష్కరణల ఫలితాలను అచ్చంగా మానవాళి శ్రేయస్సుకు ఉపయోగించగలిగితేనే వాటికి సార్థకత.



లాభాల సృష్టికి, కార్పొరేట్ల అభివృద్ధికీ మళ్లిస్తే ప్రపంచ ప్రజలకు ఇక్కట్లు మిగులుతాయి. అసమానతలు అంతకంతకూ పెరుగుతాయి.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## పలువురిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి







**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్**
అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామానికి చెందిన మేడపాటి శ్రీనివాస రెడ్డి కుమారుడు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వారితో పాటు మాజీ ఎంపీటీసీ చిచ్చారపు బాంరాజు, వలభశెట్టి శ్రీను, పడాల వీర్రాఘవరెడ్డి, వాడ్రేవు చంద్రశేఖర్, చిలకమర్తి శ్రీను తదితరులు వైయస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిక్కవోలు మండలం కొంకుదురు గ్రామానికి చెందిన ఏరువాక చిన్నయ్య కుమారుడు అప్పారావు భార్య పైడమ్మ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వారితో పాటు సత్తి నాగిరెడ్డి (రాజా), మల్లిడి కోదండం, ఎంపీటీసీ పివి, ఎంపిటీసీ అమ్మిరెడ్డి, బాబి, ఏరువాక రమణ తదితరులు వైయస్ఆర్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామానికి చెందిన కొమ్మన సీతారామూర్తి ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి. వారితోపాటు కొమ్మన ధనరాజు, కొమ్మన లక్ష్మీనారాయణ, దూళ్ళ వెంకటేశ్వర్లు, కొమ్మన పవన్ కుమార్, మాదాపు శ్రీమన్నారాయణ తదితరులు వైయస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

విజయవాడలో నైపుణ్యాభివృద్ధిపై

## కార్పొరేషన్ల ఛైర్మన్ల సమావేశం






**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** చైర్మన్లు సీడాప్ దీపక్ రెడ్డి గునాపాటి, ఏపీఐఐసీ మంతెన రామరాజు, టూరిజం నూకసాని బాలాజీ , MSME టి శివశంకర్, మారిటైమ్ బోర్డు దామచర్ల సత్య , LIDCAP పిల్లి మాణిక్యరావు, అశోక్ బాబు, MLC, వేమూరి రవి, అధ్యక్షుడు, NRI TDP వింగ్ తో కలిసి సీడాప్ సమ న్వయ వర్క్‌షాప్ నిర్వహించింది. రాష్ట్రంలోని యువతకు అందించే అవకాశాల పోర్ట్‌ఫోలియోను మెరుగుపరచడానికి ప్రతి కార్పొరేషన్ కార్యకలాపాలకు అనుగుణంగా నైపుణ్య అభివృద్ధి కార్యక లాపాలను ప్లాన్ చేయడం, అందించడంపై చర్చించారు. స్వర్ణాంధ్రగా మార్చాలనే దృక్పథంతో గౌరవనీయ ముఖ్యమంత్రి ప్రకటించిన ఆరు (6) కొత్త విధానాలు రాష్ట్రంలో పారిశ్రా మికీకరణను పెంపొందింపజేస్తాయని, ఉపాధిని పెంచుతుందని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి ప్రారంభో పన్యాసం చేశారు. యువతకు అవకాశాలుబీ తద్వారా రాష్ట్ర ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను సృష్టిస్తుంది. కాబట్టి, సమర్థ వంతమైన ఫలితాల కోసం ప్రతి కార్పొరేషన్ చేపట్టే కార్యకలాపాలను ఇంటర్ లింక్ చేయడం అవసరం ఉందని తెలియచేసారు. అప్ స్కిలింగ్, క్రెడిట్ లింకేజీ ల మద్దతుతో యువతకు స్వయం ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలను అందిం చడానికి 350కి పైగా కార్యకలాపాలను సీడాప్ గుర్తించిందని, సీడప్ సీఈవో ఎంకేవీ శ్రీనివాసులు తెలియజేశారు. అలాగే 'దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన - DDUGKY పథకం ద్వారా పరిశ్రమలకు అనుగుణంగా వేతన ఉపాధి కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణలను కూడా అందించాలని యోచిస్తున్నట్లు పేర్కొంది. ప్రతి ఛైర్మన్ వారి కార్పొరేషన్ కార్యకలాపాలు మరియు ఉపాధి అవకాశాల కోసం వివరణాత్మక సమాచారాన్ని అందించారు. లెదర్ కార్పొరేషన్ ద్వారా ప్రాసెసింగ్ యూనిట్ లను ఏర్పాటు చేసి తద్వారా ఆ రంగములు ఉన్నటువంటి అపార అవకాశాలను రాష్ట్ర యువతకు అందివ్వాలని, అలాగే నౌకాశ్రయాల అభివృద్ధి ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కి ఉన్న పొడవైన సముద్ర తీరం లో జరిగే అన్ని ఆర్థిక కార్యక్రమాల వల్ల లభించే అవకాశాలు యువతకు అందివ్వాలని, పర్యాటక రంగం మరియు ఎంఎస్ఎంఈ క్లస్టర్ల ఏర్పాటుకు మరియు ప్రాసెసింగ్, స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటుకు సమన్వయంతో పనిచేయాలని కూడా నిర్ణయించారు. మెరుగైన సమన్వయం కోసం ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించాలని, రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే చర్యలను బలోపేతం చేయడంపై చర్చించాలని చైర్మన్‌లందరూ నిర్ణయించారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్, ED, SEEDAP, SEEDAP సిబ్బంది, DDUGKY ప్రాజెక్ట్ ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీల ప్రతినిధులు మరియు ఇతర పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

## నిడదవోలులో రూ.184.74 కోట్లతో ఆర్ఓబి నిర్మాణం







**నిడదవోలు, విశ్వంవాయిస్ న్యూస్**
2025 డిసెంబర్ నాటికి నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులుపూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నిడదవోలులో రూ. 184.74 కోట్లతో, నాణ్యత ప్రమాణాలతో రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలులో నిర్మిస్తున్న ఆర్ఓబిని మంత్రి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్ఓబి పనుల పనితీరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి కావాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ 2025 డిసెంబర్ నాటికి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం 20 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, 80 శాతం పనులు ఇంకా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. కెనాల్ నుండి రైతులకు సాగు నీరు అందించడం వల్ల నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులు, రైతులు నవంబర్ మొదటి వారంలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని నీటిని ఎప్పుడు నిలుపుదల చేయాలో నిర్ణయించుకోవాలని అధి ,కారు లను మంత్రి ఆదేశించారు. నీటిని నిలుపుదల చేసిన తరువాత ఆర్ఓబి నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 20 సెంట్లు భూమి ఇంకా భూసేకరణ చేయవలసి ఉందని, రైతులు భూములు ఇవ్వడానికి సుముఖంగానే ఉన్నారని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో నిబంధ నల మేరకు 2025 డిసెంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వ్యాపారస్తులకు ఇబ్బంది కలగకుండా సర్వీస్ రోడ్లు ఏర్పా టు చేస్తామని తెలిపారు. ప్రజల రాక పోకలకు ఇబ్బందులు లేకుండా చూసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికా రులను మంత్రి ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో త్వరితగతిన పూర్త య్యేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ జి. రూప్ కుమార్, డిఈ బి వి. రమణ, ఏఈ ఎం శ్రీనివాస్ విజయ్, స్థానిక కౌన్సిలర్, నిడదవోలు పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, పట్టణ జనసేన అధ్యక్షుడు రంగా రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు నీలం రామారావు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

వరద బాధితులకు

## స్పెషలిస్టు వైద్య సేవలు

- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు
- జీవితంలో ముందుకెళ్లాలంటే ఆరోగ్యం అత్యంత ప్రధానం
- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం.బబిత





**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** వరద ప్రభావంతో విజయవాడలోని అనేక ప్రాంత ప్రజలు ఇబ్బందిపడ్డారని.. మనం హాయిగా జీవించాలన్నా, జీవితంలో ముందుకెళ్లాలన్నా ఆరోగ్యంగా ఉండటం అత్యంత ముఖ్యమని, అందుకే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ (డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్) ఎం.బబిత తెలిపారు. శనివారం విజయవాడ అర్బన్ పరిధిలోని న్యూ వాంబే కాలనీ యూపీహెచ్‌సీలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎం.బబిత.. సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.బబిత మాట్లాడుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ మార్గనిర్దేశనంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పోలీస్ శాఖ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ శిబిరం ద్వారా వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు కార్డియాలజిస్టుతో పాటు గైనకాలజిస్టు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, ఫిజీషియన్ తదితర స్పెషలిస్టు వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ సెక్రటరీ డా. హెచ్.అమర రంగేశ్వరరావు, సీఐ వెంకటేశ్వర్లు, డీపీఎంవో డా. నవీన్, డీపీవో మహేశ్, న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో బాధపడుతున్న వారా మోహన్ రావును పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



**రంగంపేట, విశ్వంవాయిస్ న్యూస్**
రంగంపేట మండలం దొడ్డిగుంట గ్రామానికి చెందిన వారా మోహన్ రావు (అప్పలస్వామి) అనారోగ్యంతో బాధ పడుతున్నారు. వారిని పరామర్శించిన అనపర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వారితో పాటు సర్పంచ్ కారి సంజీవరావు, ఎంపీటీసీ మడికి లక్ష్మీ వెంకట్రావు, గ్రామ వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు తోట వెంకటేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, సింగంపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కె. వీర వెంకట్రావు, వార్డ్ మెంబర్ సిద్ధాబత్తుల కుమార్, చంద్రమళ్ళ ఇజ్రాయెల్, వారా అబ్బులు, కె. దావీదు, యూపీ స్కూల్ చైర్మన్ ఇజ్జిన యువరాజ్, హై స్కూల్ మాజీ చైర్మన్ అడబాల శ్రీను, మాజీ వార్డ్ మెంబర్ వారా జయమ్మ, తొర్ల శ్రీను, కొండేపూడి లక్ష్మీనారాయణ, వారా యేసెబు, వారా కన్నయ్య, ఇజ్జిన యేసెబు, తదితరులు వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఏపీకి ఆర్థిక రాజధానిగా విశాఖ, కర్నూలులో హైకోర్టు బెంచ్ : సీఎం చంద్రబాబు




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం అమరావతి అని, అదే మనందరి ఏకైక రాజధాని అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని, కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటుచేస్తామని తెలిపారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరిస్తే గతప్రభుత్వం రాజధానిని నాశనంచేసిందని దుయ్యబట్టారు. రైతులను అడుగడుగునా అణగదొక్కినా వాళ్లు అద్భుతంగాపోరాడారనిసీఎం చంద్రబాబు తెలిపారు.

పుల్లా చంటియ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన

### వై.సి.పి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు

**కడియం, విశ్వంవాయిస్ న్యూస్** ..
కడియపులంకలో ఇటీవల మృతిచెందిన శ్రీసత్యదేవ నర్సరీ రైతు, మాజీ పూల వర్తక సంఘం అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ (చంటియ్య) కుటుంబాన్ని శనివారం నాడు తూర్పు గోదావరి జిల్లా వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పరామర్శించారు. కీ"శే" చంటియ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

చంటి నర్సరీ రంగం కోసం ఎంతో కృషి చేశారని తమ మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.పుల్లా సోదరులకు మరియు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో యాదల సతీష్ చంద్ర స్టాలిన్, తాడాల చక్రవర్తి, తిరుమలశెట్టి శ్రీను,ఈలీ గోపాలం, కొత్తపల్లి శివాజీ,బోడపాటి సత్తిబాబు, పాలపర్తి ప్రకాష్,కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ అక్టోబర్/20/2024

www.viswamvoice.com




# ఊరిలో పెద్దలు పంచాయతీలు పెట్టడానికేనా ?

**పద్ధతులు,పటింపులు గ్రామ పెద్దలకు అవసరం లేదా?... సనాతన ధర్మం అంటే దేశ సంస్కృతిని కాపాడు కోవడమే కదా!**

**ప్రభుత్వం ఎలాగూ రూల్స్ పాటించదు,గ్రామ ప్రజలు ఎమ్ చేస్తున్నారు ?... అధికారులు,ఆలయ కమిటీ ఆదమరచిపోయారా ?**



**రాయవరం/రామచంద్రపురం విశ్వంవాయిస్ న్యూస్ :** పసలపూడి గ్రామంలో స్థానిక మెయిన్ రోడ్ అనుకుని ఆంజనేయ స్వామి గుడి మరియు సాయిబాబా గుడి ముందు నుండి పసలపూడి గ్రామంలోకి వెలవలసిన మార్గం. ఈ రెండు గుడిలలో పసలపూడి గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంత వాసులు,రోడ్ ప్రయాణం చేసే ప్రయాణికలలో అనేక మంది భక్తులు పూజలు చేస్తూవుంటారు. అనేకమందితో పూజలు అందు కుంటున్న ఈ గుడి వెనకాల మద్యం అమ్మడం ఆశ్చర్యం కలిగిస్తుందని కొంతమంది భక్తులు మాట. నిన్న మొన్నటి వరుకు అదే షాప్ లో మెడికల్ వుండేదని ఇప్పుడు మద్యం షాప్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సనాతన ధర్మం అంటే భారత దేశ సంకృతిని కాపాడుకునే వుండాలి,దానిని గౌరవించే విధంగా ఉండాలి కాని అగౌరవ ఇచ్చే విధంగా ఉండకూడదు అనే విషయం గమనించాలి. ప్రస్తుత రోజులలో ఎవరి స్వార్థం వాళ్ళు చూసుకుంటూ,స్వార్ధ పూరిత రాజకీయలు కోసం భారత దేశ సంకృతి, సంప్రదాయలను దిగజార్చే విధంగా వుంటున్నాయి అని కొందరు వాదన. అయితే ఎవరికి నచ్చిన వాళ్ళు సొంత నిర్ణయాలు తీసుకుంటూ,రాజకీయ నాయకులు అండ దండాలుతో ప్రజా క్షేత్రంలో అనేక తప్పుడు నిర్ణయాలు తీసుకొని, రాబోయే తరాలకు ఎమ్ సందేశం ఇస్తున్నారో అర్థం కాని ప్రశ్నలు. ఇది ఎలావుంటే ఊరిలో పెద్దలుమని చలామణి అయినా,అక్కడక్కడా జరిగిన పంచాయతీలో పెద్దరికం చూపిస్తూ మేకపోతు గాంబిర్యం చూపిస్తారు తప్ప ఊరు కట్టుబాటులు తుంగలో తొకస్తున్నారు. గ్రామ సమస్యలు ఎలా వున్న పవిత్రంగా చూసుకునే దేవాలయాలను గౌరవించడం మరచిపోతున్నారు. అన్ని తెలిసికూడా నాకెందుకులే అని గాలికి వదిలేసిన సందర్బం. వీళ్ళు ఇలా ఉంటే ఊరిలో వున్న యువత ఎమ్ చేస్తున్నారో అని ఆలోచింపజేసే సందర్భాలు వున్నాయి. ఇక ఆలయ కమిటీ అయితే ఆదమరచి ఉండటంతో భక్తులు మనోభావాలును దెబ్బతిసే విధంగా ఉందంటూ ఆవేదన చెందుతున్నారు. ఆలయ కమిటీ వారు కనీసం కంప్లైంట్ ఇచ్చే ప్రయత్నం కూడా చేయలేదని సమాచారం వుందంటున్నారు. ఇక అధికారులు సైతం పరిమిషన్ ఎలా ఇచ్చారో తెలియలేదు. గుడికి,బడికి 100 మీటర్లు దూరంగా వైన్ షాప్ లు ఉండాలనే నిబంధన మరచి నిబంధనలుకు విరుద్ధంగా మద్యం షాప్ కు పరిమిషన్ ఇవ్వడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు హామీలలో మద్యపానం ఒకటిగా ఉందంటే ఒకసారి ఆలోచించాలి. మద్యం సీసా పైనా ఆరోగ్యానికి హానికరం అని వున్నా ఏదో ప్రజలకు మంచి చేసే పథకంలా మద్యంపానం పై హామీలు. వాటికీ ప్రజలు జెజెలు. రాష్ట్రంలో మద్యం షాప్ లో ఎక్కడ ఉన్నవో గుర్తించి రూల్స్ కి అనుగుణంగా లేని షాప్ లుపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దేవాలయాలకు, విద్యాలయకు 100 మీటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని. లేని పక్షంలో పరిమిషన్ ఇచ్చిన అధికారులుపై చర్యలు తీసుకోవాలని భక్తులు అంటున్నారు.

## 116 వారం సాయిప్రియ సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 116 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 1.45 గంటల మధ్య మొత్తం 800 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

## నీటి సంఘం ఎన్నికలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు నిర్ణయించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. శనివారం కలెక్టరేట్ లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు మేరకు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో గోదావరి, ఏలేరు, పంప, సుబ్బారెడ్డి సాగర్ ఆయకట్టు కింద ఇప్పటికే నీటి సంఘాలు ఉన్నాయని, దీనికి సంబంధించి ప్రాదేశిక నియోజకవర్గం వారీగా అడంగల్ అనుసరించి రైతులు వివరాల జాబితా సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా తూర్పు ఆయకట్టు కింద నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రాదేశిక నియోజకవర్గం పరిధి నిర్ణయించేందుకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు మండల స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువులోపు జిల్లాలో నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, ఇరిగేషన్ ఎస్ఈ జీ. శ్రీనివాసరావు, ఈఈ శేషగిరిరావు, కాకినాడ, పెద్దాపురం డీఈ ఎం.రవి, కాకినాడ, ఆర్ పోచారావు, పుష్కర కెనాల్ ఈఈ రాజేశ్వరరావు, శ్రీనివాసు ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించిన కీర్తిలాల్స్

**ప్రత్యేకమైన డైమండ్ మరియు గోల్డ్ జ్యువెలరీ కలెక్షన్స్ బ్రైడల్ స్టూడియో**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** చక్కటి వజ్రాభరణాలలో విశిష్టమైన పేరు కీర్తిలాల్స్,అక్టోబర్ పన్నెండున రాజమండ్రిలో తన పద్నాలుగవ రిటైల్ షోరూము సగర్వంగా ప్రారంభించారు. ఈ విశాలమైన మరియు సొగసైన షోరూమ్ ప్రతి రోజు అనేక రకాల బంగారు ఆభరణాలను ప్రదర్శిస్తుంది. అద్భుతమైన బ్రైడల్ కలెక్షన్లను దర్శించండి, అన్నీ సౌకర్యవంతంగా ఒకే చోట ఉంచబడ్డాయి. రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వారి సతీమణి మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని షోరూంని ప్రారంభించారు. కొత్త కీర్తిలాల్స్ షోరూమ్ యొక్క ప్రత్యేక లక్షణం దాని ఇంటిగ్రేటెడ్ బ్రైడల్ స్టూడియో, ఇది బ్రైడల్ జ్యూవెలరీ షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది. ఈ స్టూడియోలో సున్నితమైన బ్రైడల్ సెట్టీలు, కంకణాలు, నక్లెస్లు మరియు చెవిపోగులతో సహా విస్తృతమైన బ్రైడల్ ఆభరణాల ఎంపిక ఉంది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన స్టూడియోలో, కస్టమర్లు కొనుగోలు చేయడానికి ముందు వారి ఆభరణాల డిజైన్లను చూడవచ్చు, ఇది పూర్తి సంతృప్తిని నిర్ధారిస్తుంది. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, కీర్తిలాల్స్ పరిమిత సమయ మొదటి ప్రమోషన్ ను అందిస్తోంది. విలువ ఆధారిత సేవలపై 50% తగ్గింపుతో పాటు డైమండ్ ఆభరణాలపై క్యారెట్‌కు పన్నెండువేల రూపాయలు వరకు తగ్గింపును అందిస్తోంది. కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ మిస్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ "రాజమండ్రిలో మా పద్నాలుగవ షోరూమ్ ను ప్రారంబించడం మాకు చాలా సంతోషంగా ఉంది. ఇంటిగ్రేటెడ్ బ్రైడల్ స్టూడియో వదువులకు అనుకూలమైన మరియు మరపురాని షాపింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ప్రత్యేకమైన మరియు అద్భుతమైన ఆభరణాలను కోరుకునే వారికి ఈ కొత్త ప్రదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా మారుతుందని మేము నమ్ముతున్నాము." ఆకట్టుకునే మూడువేల రెండువందల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఈ షోరూమ్ విలాసవంతమైన షాపింగ్ వాతావరణాన్ని అందించేలా రూపొందించబడింది. దీని ఆధునిక శైలి వినియోగదారులందరికీ ఆహ్లాదరమైన, ఆహ్వానించదగిన ఆకర్షణీయమైన రంగులను కలిగి ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేకమైన, వినూత్నమైన ఆభరణాలను రూపొందించే నైపుణ్యం కలిగిన డిజైనర్ల బృందంతో కీర్తిలాల్స్ గర్వపడుతుంది. సాంప్రదాయ నుండి సమకాలీనానికి వివిధ ప్రత్యేక శైలులను కలిగి ఉన్న డిజైనర్ల బృందం, క్లయింట్లతో కలిసి వారి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించిన ఆభరణాలను రూపొందించడానికి పనిచేస్తుంది. దీనికి అనుబంధంగా అత్యాధునిక తయారీ కేంద్రం కీర్తిలాల్స్ వజ్రాలు అద్భుతంగా కనిపించేలా, అధికనాణ్యత గల ఆభరణాల ఉత్పత్తిని నిర్ధారిస్తుంది. ఈ తయారీ ప్రక్రియ ఆదునిక సాంకేతికతతో సాంప్రదాయ వాస్తకళను నైపుణ్యంగా మిళితం చేస్తుంది.




ఇంటిగ్రేటెడ్ బ్రైడల్ స్టూడియోతో కూడిన కొత్త కీర్తిలాల్ఫ్ షోరూమ్ చిరునామా:
ఏ వీ అప్పారావు రోడ్, HDFC బ్యాంక్ ఎదురుగా, రాజమండ్రిలో ఉంది.
కీర్తిలాల్స్ గురించి: కీర్తిలాల్ కాళిదాస్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ 'కీర్తిలాల్స్' అనే బ్రాండ్ పేరు మీద దక్షిణ భారతదేశంలో పద్నాలుగు ప్రత్యేకమైన షోరూంలు, తన ఆన్లైన్ స్టోర్స్ %ఝఝ.ఎఅతీఅ-శ్రీఖశ్రీం.ఎశీఎ% ద్వారా కార్యకలాపాలు సాగిస్తోంది. మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల విషయంలోను, చిల్లర అమ్మకాల విషయంలోనూ కూడా ఐఎస్ఐఒ 9001:2008 ధృవీకరణ సాధించిన తొలి వజ్ర, బంగారు ఆభరణాల బ్రాండ్ కీర్తిలాల్స్, ఈ బ్రాండ్ ప్రధాన దుకాణం కోయంబత్తూర్ లో వుంది. మూడు దశాబ్దాలుగా కార్యకాపాలు నిర్వహిస్తున్న వారసత్వంతో ఐదు ఖండాల్లో విస్తరించి, మూడులక్షల మంది ఖాతాదారుల నమ్మికతో ముందుకు సాగుతోంది. ఈ బ్రాండ్ కి కొయంబత్తూర్, చెన్నై,మదురై, తిరుప్పూర్, కొచ్చి,బెంగళూరు, హైదరాబాద్,విజయవాడ, విశాఖపట్నంలలో రిటైల్ షోరూంలు వున్నాయి. న్యూజెర్సీ,యూఎస్ఎ లో సేల్స్ డెస్క్ ఉంది.

# బి.సి కార్పొరేషన్‌కు కుమ్మర్ల వినతి

**రాష్ట్ర ప్రచార కమిటీ ఛైర్మన్ దాలిపర్తి వేమన**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బి సీ కార్పొరేషన్ ఈ డి శ్రీనివాస్ ని, ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ దాలిపర్తి వేమన మర్యాద పూర్వకంగా కలుసుకుని,2014 నుండి 2019 వరకు గల తెలుగు దేశ ప్రభుత్వం బి సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించి కుమ్మర సామాజిక వర్గం వారిని ఆదుకొందని,2019 నుండి 2024 వరకు ఉన్న వైకాపా ప్రభుత్వం ఏ విధమైన సబ్సిడీ రుణాలు ఇవ్వకుండా కుమ్మర సామాజిక వర్గం వారిని నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం అన్ని బి సి సామాజిక వర్గాల వారిని పారదర్శకతతో అభివృద్ధి చేయాలని ధ్యేయంతో ఉందని సిఎం చంద్రబాబు నాయుడు చెబుతున్నారు,కనుక 1) కుమ్మర కుల వృత్తిదారులు చెరువులు, పంట కాలవలు, మరియు నదీ పరివాహక ప్రాంతాల నుండి నిరాంటకంగా, నిరభ్యంతరంగా మట్టిని తీసుకోవడానికి పాత జీ ఓ లను పునరుద్ధించాలి. 2) కులవృత్తి చేయడానికి వీలు లేని ప్రాంతాలలో "ఆదరణ- విశ్వకర్మ వంటి పథకాల" ద్వారా కుట్టు మిషన్లు, ఇతర ప్రత్యామ్నాయ పరికరాలను ఇవ్వాలి. 3) బి సి కార్పొరేషన్ ద్వారా తక్కువ జనాభా గల గ్రామాలలో వ్యక్తిగత సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. 4) పూర్వం నుండి ఉన్న "కుండలు కాల్చుకునే ఆవ లు", కుమ్మర స్మశాన వాటికలకు చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ పత్రాలు మంజూరు చేయాలి. 5) చేనేత కార్మికులు గీత కార్మికులకు మాదిరిగానే 50 సం"లు నిండిన వారికి పెన్షన్ సౌకర్యము కల్పించాలి. మా సమస్యలను సహృదయంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించ వలసిందిగా దాలిపర్తి వేమన మెమోరాండమును బి సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ కార్యదర్శి మంతెన శ్రీనివాసరావు మరియు కుమ్మర కుల సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

# పట్టభద్రులు తప్పక తమ ఓటును నమోదు చేసుకోవాలి

**2021 సంవత్సరానికి ముందు డిగ్రీ , ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారు అర్హులు**

**రంప ఎమ్మెల్యే మిరియాల, శిరీష దేవి భాస్కర్.. ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ బాచినేని శ్రీకాంత్**





**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** 2025 మార్చిలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2021 సంవత్సరానికి ముందు డిగ్రీ లేదా ఇంజనీరింగ్ పూర్తిచేసిన ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకోవాలని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ , ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ బాచినేని శ్రీకాంత్ పేర్కొన్నారు. 2019లో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేసిన వారైనా మరలా ఎమ్మెల్సీ ఓటు కోసం తప్పక నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఓటును ఆన్లైన్ లో లేదా ఆఫ్లైన్ లో కూడా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్లో అయితే ఏపీ సీఈఓ పోర్టల్ లో , ఆఫ్లైన్ లో అయితే స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ , రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ బాచినేని శ్రీకాంత్ పేర్కొన్నారు. పట్టభద్రులు ప్రతి ఒక్కరూ తప్పక తమ ఓటును ముందుగా నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## అచ్చ తెలుగు అమ్మాయిల పండుగ

# "అట్ల తదియ"

**స్త్రీల సౌభాగ్య వ్రతం అట్లతద్ది**

**అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీ దేవికి ప్రత్యేక పూజలు**

**మండలంలో అట్లతద్ది వేడుకల సందడి**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మహిళలు జరుపుకునే పండగలలో ఒకటి అట్ల తద్ది. ఈ అట్లతద్ది పండుగను పెళ్ళికాని ఆడపిల్ల నుంచి పెళ్లి అయిన స్త్రీల వరకూ ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ఈ అట్లతద్ది పండగ ఆశ్వయుజ మాసంలో దసరా పండుగ తరవాత వచ్చే తదియ తిథి రోజున జరుపుకోవడం సంప్రదాయం. అయిదేళ్ళు దాటిన ఆడపిల్లల నుంచి పెద్దల వరకు జరుపుకునే అట్లతద్ది. పెళ్ళికాని పిల్లలు మంచి భర్తకావాలని, పెళ్ళైనవారు మంచి భర్త దొరికినందుకు, ఆ భర్త దీర్ఘాయుస్సు కోసం చేస్తారు. మహిళలు శనివారం అట్లతద్ది పండుగను సంప్రదాయ బద్దంగా భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. శ్రీక్రోధి నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని మండపేట నియోజకవర్గం రాయవరం మండలం అన్ని గ్రామాలలో మహిళలు శనివారం అట్లతద్ది పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. హిందూ సాంప్రదాయ ప్రకారం పెళ్లి చేసుకున్న ప్రతి యువతి తొలి అట్లతద్ది పర్వదినాన్ని అట్టహాసంగా భక్తి శ్రద్ధలతో గౌరీపూజ చేసుకోవడం రివాజుగా మారింది. అట్లతద్దె నోము చేస్తే పెళ్ళి కాని వారికి పెళ్ళి అవుతుందని అందమైన భర్త లభిస్తాడని, పెళ్ళయిన స్త్రీలు సౌభాగ్యంతో, సుఖ సంతోషాలతో జీవిస్తారనే నమ్మకం మహిళల్లో అనాదిగా వస్తుంది. అందులో భాగంగానే ఆశ్వయుజ బహుళ తదియ రోజు అట్లతద్ది పండుగతో పల్లెల్లో సందడి వాతావరణాన్ని నెలకొల్పింది. వేకువజామునే మహిళలు స్నానమాచరించి వ్రతాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా కొత్తగా వివాహమైన నవవధువులు మధ్యాహ్నం వేళ 11 రకాల ఫలాలు, అట్లుతో మంచంపై పెట్టి 11 మంది ముత్తయిదువలకు వాయనాలను 'ఇస్తినమ్మా వాయనం... తీసుకుంటినమ్మా వాయనం' అంటూ వాయనాలను అందజేశారు. సాయంత్రం సమయంలో మహిళలంతా కాలువ గట్టు వద్దకు చేరి వరిదుబ్బులకు పూజలు చేసి, గౌరీదేవి పాటలు పాడారు. అధిక సంఖ్యలో మహిళలు సమీపంలోని దేవాలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు చేయడంతో పలు దేవాలయాలు కిటకిటలాడాయి. సాయంత్రం సమయంలో చంద్రున్ని చూసిన అనంతరం మహిళలు ఉపవాస దీక్షను విరమించారు. మండలంలోని వెదురుపాక, రాయవరం, వి.సావరం, నదురుబాద, లొల్ల, సోమేశ్వరం, మాచవరం, పసలపూడి, చెల్లూరు, వెంటూరు, కూర్మాపురం, కురకాళ్లపల్లి గ్రామాల్లో అట్లతద్ది సందడి ఇంటింటా కన్పించింది.



## జనసేన పార్టీ సీనియర్ నాయకుడు
### పుట్టినరోజు సందర్భంగా..

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జనసేన పార్టీ సీనియర్ నాయకుడు గండి స్వామి పుట్టిన రోజు వేడుకలకు పలువురు కూటమి నాయకులు జనసైనికులు జనసేన నాయకులు టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో గవర్నమెంట్ హాస్పటల్లో డొక్కా సీతమ్మ అన్నదాన శిబిరం ఏర్పాటు చేసి పలువురికి ఆహారం అందించారు.



## ఎపిఎంఎఫ్ ఆహ్వానపత్రిక
### ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఎపిఎంఎఫ్) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ మహాసభ ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అమలాపురం కిమ్స్ హాస్పిటల్ అండ్ మెడికల్ కాలేజి మీటింగ్ హాలులో నిర్వహిస్తారు. ఈ మహాసభ ఆహ్వానపత్రికను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శనివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, పాత్రికేయులు చొల్లంగి అప్పాజీ, గుత్తుల వెంకట రమణమూర్తి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.




## పాట్రిక్స్ అకాడమీ సైన్స్ ఎగ్జిబిషన్‌కు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెంలో సెయింట్ పాట్రిక్స్ అకాడమీలో జరిగిన ఆర్ట్స్,క్రాఫ్ట్ అండ్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన పరికరాలను సందర్శించి వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

## అన్న క్షేత్రశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో హరే కృష్ణ మూమెంట్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన అన్న క్షేత్ర శాలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో



అన్న క్యాంటీన్‌లకు ఇక్కడ నుండే ఆహారం సరఫరా చేస్తారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్న క్షేత్రాన్ని సత్యానందరావు పరిశీలించి యాజమాన్యాన్ని,నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభి రామయ్య, కంఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి,యల్లమెల్లి జగన్మోహన్, కాస సాగర్, అల్లూరి కృష్ణంరాజు, బండారు శ్రీను, కుంచనపల్లి దొరబాబు, యర్రంశెట్టి బుజ్జి, మిరియాలు రాము, వెలుగొట్ల త్రిమూర్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం గర్వించదగ్గ పారిశ్రామిక దిగ్గజం
# రతన్ నోవెల్ టాటాకు ఘన శ్రద్ధాంజలి

### టాటా మరణం రవాణా కార్మికులుకు తీరని లోటు - రామచంద్రపురం లారి యూనియన్ అసోసియేషన్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత్ దేశ రవాణా ప్రరిశ్రామిక దిగ్గజం, టాటా గ్రూప్ సంస్థల అధిపతి నోవెల్ టాటా మృతికి రామచంద్రపురం లారి ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గన్నమని చక్రవర్తి ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సంతాపం తెలియజేస్తూ ఘన శ్రద్ధాంజలి గటించారు.ఈ సందర్భంగా లారి యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రవర్తి మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ రంగం పితామహుడు,ప్రముఖ ఇండస్ట్రీ లిస్ట్,దేశంలో పకృతి వైపరీత్యా ఆపద కాలంలో ఆదుకునే గొప్ప మనసున్న ధానశిలి, ఎంతోమంది నిరుద్యోగులు పాలిట పేదల దైవసంభూతుడు నోవెల్ రతన్ టాటా మరణం దేశానికీ మరియు కార్మికులుకు తీరని లోటని అన్నారు.అలానే రతన్ టాటా జీవితం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సమాజానికి అయన చేసిన సేవలను దేశంలో వున్నా దిగ్గజ పారిశ్రామిక వ్యక్తులుతో పాటు,చిన్న చిన్న సంస్థల అధినేతలు రేపటి భారత్ దేశ అభివృద్ధికి ఉపయోగ పడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అలానే రతన్ టాటా ఎంతోమంది నిరుద్యోగులు కు ఉపాధి కల్పించే విధానం అందరూ అవాలంభించుకోవాలని కోరారు. రతన్ టాటా జీవిత చరిత్రను



చక్రవర్తి వివరిస్తూ అయన డిసెంబర్ 28న బొంబాయిలో జన్మించారని,1991-2012 టాటా గ్రూప్‌కు ఛైర్మన్‌గా పని చేశారన్నారు.అలానే న్యూయార్క్‌లోని కార్నెల్ విశ్వవిద్యాలయం నుండి ఆర్కిటెక్చర్‌లో పట్టభద్రుడయ్యారని,టాటా గ్రూప్‌కు సారథ్యం వహించిన తర్వాత దానిని విస్తరించేందుకు రతన్ టాటా చురుకుగా తన ప్రయత్నాలు ఫలించే విధంగా ప్రయత్నిం చేశారని తెలిపారు.టాటా తన వ్యాపారాలను గ్లోబలైజ్ చేయడంపై ఎక్కువ దృష్టి పెట్టడంతో పాటు 2000లో లండన్‌కు చెందిన టెడ్లీ టీని 431.3 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారని ఈ సందర్భంగా వివరించారు. దేశ చరిత్రలో ఏ పారిశ్రామిక వ్యక్తి చేయలేని సాహసం రతన్ టాటా ఆలోచనలో మధ్యతరగతి ప్రజలకు కారు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో రతన్ టాటా నానో కారును తీసుకొచ్చారు.పేదవాడు కూడా కారులో తిరిగే రోజు రావాలని, పేదవాడుకి కూడా కార్ లో తిరగలానే కలలు ఉంటాయని సాటి మనిషిగా ఆలోచన విధానాన్ని మాటలలో వర్ణించాలేమని చక్రవర్తి అన్నారు.అందుకే పేదవాడికి అందుబాటులో ఉండేలా దీని ధర సుమారు లక్ష రూపాయలు ఉండేలా ఏర్పాటుకి కృషి చేశారు.తదనంతరం 2012లో టాటా గ్రూప్ ఛైర్మన్‌గా పదవీ విరమణ చేసి,టాటా సన్స్ ఛైర్మన్‌గా సైరస్ మిస్త్రీని తొలగించిన తరువాత,అక్టోబర్ 2016 నుండి తాత్కాలిక ఛైర్మన్‌గా కూడా కొంతకాలం పనిచేయడం జరిగిందని,2017 జనవరిలో నటరాజన్ చంద్రశేఖరన్ టాటా గ్రూప్ ఛైర్మన్‌గా నియమితులైనప్పుడు రతన్ టాటా పదవీ విరమణ అయిందన్నారు.

# ఏజీపీగా లకాని పద్మ కమలకుమారి

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సీనియర్ అడ్వకేట్ లకాని పద్మ కమల కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ మహేష్ కుమార్ చేతులు మీదగా నియామక ఉత్తర్వులు అందజేశారు. 2012 ఏజీపీగా సేవలందించడంతో పాటు బార్ అ సోసియేషన్ మరియు నెంబర్ పనిచేసారు.కాంగ్రెస్ పార్టీ నాయకురాలుగా,టెలికం అడ్వైజరీ మెంబర్ గాను మరియు రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిలర్,అలానే కృత్తివేంటి పేర్రాజు పంతులు కళాశాల ట్రస్ట్ మెంబర్‌గా వివిధ హోదాల్లో సేవలందించారు.



ప్రస్తుత ప్రభుత్వం నిరుపేదలకు కడుపు నింపేందుకు సేవాలందిస్తున్న అన్నా క్యాంటీన్ నిర్వహణకు పదివేల రూపాయలు విరాళాన్ని అందించారు. కమలకుమారి మాట్లాడుతూ ఏజీపీగా సేవలు అందించేందుకు సహకరించి నాపై నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,రాష్ట్ర కార్మిక వైద్య బీమా సేవల శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏజీపీగా ఉత్తర్వులు అందుకున్న సీనియర్ అడ్వకేట్ పద్మ కమల కుమారుని పలువురు రాజకీయ అనధికార అధికార ప్రముఖులు అభినందించారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి

**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని అంబాజీపేట తాసిల్దార్ కోరారు. ముక్కామల గ్రామంలో శనివారం గ్రామసభ జరిగింది. జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశాలు మేరకు శనివారం నుండి రీ సర్వే జరిగిన గ్రామాలలో గ్రామసభ చేయ బడుననీ తెలిపారు. రీ సర్వేలో భూమీ విషయంలో తేడాలు ఇతరేతర అభ్యంత్రాలు ఏమైనా ఉన్న యెడల దరఖాస్తు చేసు కోవచ్చు. అంబాజీపేట మండలంలో 4 గ్రామాలలో రెసర్వే పూర్తి కాబడినదనీ తెలిపారు. ముక్కామల గ్రామసభ 19.10. 24 10.30 గంటలకు ప్రారంభమవుతుందని అన్నారు. పసుపల్లి గ్రామసభ 21.10.24, వక్కలంక 22.10.24 మొసలపల్లి గ్రామాలలో ఉంటుందని తెలిపారు. శనివారం ముక్కామల గ్రామంలో భూమి రిసర్వే భూ సమస్య పరిష్కార వేదిక జరిగింది.




# ఓటింగ్ యంత్రాల గోదాముల తలుపుల సీళ్ళు చెకింగ్

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం అక్టోబర్ 19: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రైయల్ (వీవీ ప్యాట్) భద్రపరచిన గోదాముల తలుపుల సీళ్ళను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. శనివారం ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల మూడవ అంత స్తులో ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్ రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమా పక శాఖల అధికారులతో నెలవారి తనిఖీలో భాగంగా కలిసి పరిశీలించారు. ఈవీ ఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఈవీఎంలు, వివిప్యాట్లు భద్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదా మును క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగు తోదన్నా రు. అదే విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొంది న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదామును పూర్తిగా తనిఖీ చేసి భారత ఎన్నికల సంఘానికి సమగ్రమైన నివేదికను రూపొందించి పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంక టేశ్వర్లు, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ మురళీ కృష్ణ, స్థానిక తహసీల్దార్ సుబ్బలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ శివరాజు, ఆర్ ఐ రవిశంకర్, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పల్లె పండుగలో టి.డి.పి.నాయకులు జోరు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం ఇమ్మిడివరప్పాడు, రోళ్ళ పాలెం, తాండవపల్లి, చిందాడగరువు, కామనగరువు మరియు రెడ్డిపల్లి గ్రామాల్లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా నాయకులు బోళ్ల సతీష్, అల్లవరం మండల అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబురాజు, మాజీ జడ్పీటీసీ అధికార బాబ్జిజయలక్ష్మి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, రూరల్ మండల అధ్యక్షులు మల్లులు పోలయ్య, చాకూరు గున్నేపల్లి సర్పంచ్ పెద్దిరెడ్డి రాము, కామన రాజు, రాజులపూడి వెంకటేశ్వరరావు(భీముడు), కైర్యం రాము, కైర్యం సత్తిబాబు, నంద్యాల దొరబాబు, గుమ్మళ్ల దొరబాబు, మట్టా మహాలక్ష్మి ప్రభాకర్, నంద్యాల బుజ్జి, మండేలా బుజ్జి, మండేలా దుర్గ, లక్ష్మణ్, దాసం బ్రదర్స్, కె. జయ ప్రకాష్ నారాయణ, కె. నాయుడు, పాల్గొన్నారు.



# జనసేన పార్టీలోకి కల్వకొలను తాతాజీ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకులను తాతాజీ శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరినారు అక్టోబర్ 5వ తేదీన ఆయన జనసేన పార్టీలో చేరుతారని వార్తలు వచ్చాయి అయితే కొన్ని అనివార్యాలు కారణంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అస్వస్థతకు గురి కావడంతో జనసేనలో చేరే ప్రక్రియ వాయిదా పడింది దీనిపై కోనసీమలో




నాయకులు కొంతమంది ప్రజానీకం రకరకాలుగా వదంతులు సృష్టించినప్పటికీ వాటన్నిటికీ చెక్కు పెడుతూ శనివారం జనసేన పార్టీ కార్యాలయం మంగళగిరిలో ఆయన అభిమానుల సమక్షంలో జనసేన ని పవన్ కళ్యాణ్ చేతుల మీదగా కలవకొలను తాతాజీ జనసేనాని పవన్ కళ్యాణ్ చేతులమీదుగా తాతాజీ జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు కల్వకులను తాతాజీ జనసేనలో చేరడంతో తాతాజీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

# ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రాధాన్యత

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న కోనసీమ జిల్లాలో కొబ్బరి, ఆక్వా విలువ ఆధారిత స్వయం ఉపాధి ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు స్థాపనకు ప్రాధాన్యతనిస్తూ ఆ దిశగా అధికారులు మరింతగా ఔత్సాహిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం కొత్తపేట ఆర్‌డిఒ కార్యాలయం నందు జాతీయ గ్రామీణ జీవనోపాదుల కమిటీ పర్యటనలో గుర్తించిన అం శాలు, ఉచిత ఇసుక పాలసీ పూర్తిస్థాయి సన్నద్ధత అంశాలపై సంబంధిత అధికా రులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొబ్బరి, ఆక్వారంగ విలువ ఆధారిత ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ల స్థాపనకు మరింత చొరవ చూపి స్థానిక ప్రజానీకానికి జీవనోపాదులు పెంపొందించాలని ఆదేశించారు. వివిధ రకాల పథకాల ద్వారా యూనిట్లు గ్రౌండింగ్ కు రాయితీతో కూడిన రుణాల కల్పన ద్వారా ఈ ప్రాంత సామాజిక అభివృద్ధికి యితోదికంగా సహాయ పడాలన్నారు. జిల్లాలో చిన్న తరహా ఆహార పరిశ్రమల ఏర్పాటుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. అదే విధంగా వివిధ కేంద్ర రాష్ట్ర స్కీములు నేడు అందుబాటులో ఉన్నాయని వాటి ద్వారా జీవనోపాదుల పెంపుదలకు జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ, పరిశ్రమల కేంద్రం, బ్యాంకర్లు పూర్తి సమన్వయం వహించాలని సూచించారు. ఇటీవల కొత్తపేట, కపిలేశ్వరపురం కాట్రేనికోన, కె.గంగవరం మండలాల్లోని 10 గ్రామ పంచాయతీలైన అవిడి, గంటి, మోడేకుర్రు, కోటిపల్లి, ఊడిమూడి, తాతపూడి, నేలటూరు, బంటుమిల్లి, చెయ్యరు, పేకేరుల్లో జాతీయ గ్రామీణ జీవనోపాదుల కమిటీ పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారా జీవనోపాదుల పెంపుదల అంశాలపై పర్యవేక్షించి ఒదన్నారు. స్వయం సహాయక సంఘాలు చేపట్టిన చిన్న తరహా పరిశ్రమలు జిల్లా నీటి యజమాన్య సంస్థ ద్వారా చేపడుతున్న నరేగా పనులు గృహ నిర్మాణాలను కమిటీ క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసిందని ఆయన తెలిపారు. స్వయం సహాయక సంఘాల వ్యక్తిగత కార్యకలాపాలు స్థాపన నిర్వహణ తీరును ఈ కమిటీ అభినందించిందని తెలిపిందన్నారు. సహాయక సంఘాలకు సంబంధించి బ్యాంకులలో పొదుపు చేసిన నిధులు విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సంఘాలు కోరుతున్నట్లు కమిటీ సభ్యులు కలెక్టర్‌కు తెలిపారు.



## సూర్యారావుకు చిరు సత్కారం

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు యమ్.రవికుమార్ కార్యదర్శి అలీము, సురభిశారద విశ్రాంత పోస్ట్ మాస్టర్, సంఘ సేవకులు, అలాయి డాక్టర్ తురగా సూర్యారావుకు చిరుసత్కారం చేశారు. చేయూత సంస్థలో భాగం అవుతానని సూర్యారావు వెల్లడించారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాలు తనకు స్ఫూర్తి అని అన్నారు. ముందు ముందు చేయూతలో భాగస్వామి అవుతానని సంస్థతో కలిసి ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు.



## మాలల మహా పాదయాత్రకు సంపూర్ణ మద్దతు

**- భద్రాద్రి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ అల్లాడి పాల్ రాజ్**

**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరుస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే అంశంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి.సుధాకర్ చేపట్టిన మహా పాదయాత్రను భద్రాచలం నియోజకవర్గం నుండి ప్రారంభి స్తున్నారు. ఈ క్రమంలో భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మాలలు అందరూ పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ అల్లాడి పౌల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్‌గా ఈ పాదయాత్ర పర్యవేక్షణ చేస్తున్నట్లు అల్లాడి పౌల్ రాజు తెలిపారు.



# పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు

- గ్రామాల అభివృద్ధితో దేశాభివృద్ధి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం
- కిర్లంపూడి మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ..





**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని అందుకే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కిర్లంపూడి మండలం జగపతినగరం, చిల్లంగి, కిర్లంపూడి, భూపాలపట్నం, గోనేడ గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అతిథిగా పాల్గొనారు. ముందుగా చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగపతినగరం గ్రామంలో కోటి రూపాయలతో చిల్లంగి లక్షల50 రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డ శంకుస్థాపన చేశారు. కిర్లంపూడి గ్రామంలో 1కోటి రూపాయలతో భూపాలపట్నం20 లక్షలు నిర్మిస్తున్న రోడ్లు డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. గోనేడ గ్రామం 20 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా నెహ్రూ మాట్లా డుతూ శనివారం, కిర్లంపూడి మండ లంలో పల్లె పండు గ కార్యక్రమం విజయవంతంగా సాగిందని తెలి పారు. గత జగన్ ప్రభుత్వ పాలన వైఫల్యాలతో గ్రామాలు అభివృద్ధి లేక విలవిలలాడాయని నేడు పండుగలా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గ్రామాల్లో ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, సర్పంచి గుడాల శ్రీలత రాంబాబు, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, వీరం రెడ్డి కాశి బాబు, అల్లు విజయ కుమార్, నీలం శ్రీనివాస్, గండే చెల్లారావు, ఎంపీటీసీ ఆళ్ల శ్రీలక్ష్మి నానాజీ, కాకిలేటి రాయుడు, పాఠం శెట్టి మురళీకృష్ణ, ఆళ్ల బాబులు, ఆల శ్రీమన్నారాయణ, జ్యోతుల రాంబాబు, గోడే బాల, గంధం ఈశ్వర రావు, కంఠ శ్రీను, సూరిశెట్టి వెంకట శివ, ఇంటి చెల్లారావు, పంచాయతీ రాజ్ డి ఈ ఉమ శంకర్, జేఈ నారాయణమూర్తి, ఎంపీడీవో హరికృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతులు
# దళారులను నమ్మి మోసపోవద్దు..

- కనీస మద్దతు ధరపై రైతులు అవగాహన పెంచుకోవాలి
- పౌరసరఫరాల సంస్థ డిఎం దేవుల నాయక్..

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఖరీఫ్ 2024-25 రైతులు పండిచిన ధాన్యాన్ని దళారులు మరియు మధ్య వర్తులకు అమ్ముకొని మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీసం మద్దతు ధరపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలని కాకినాడ జిల్లా పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవుల నాయక్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుగాలం శ్రమించి పండించిన రైతులు నష్టపోకూడదనే లక్ష్యంతో ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్న ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించడం జరిగిందన్నారు. ఇందుకు కాకినాడ జిల్లాలో 277 ధాన్యము కొనుగోలు కేంద్రాలను రైతు సేవ కేంద్రాలలో ఏర్పటు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. ధాన్యము సేకరణకు అవసరమగు గోను సంచులను, హమలిలను, రవాణా వాహనాలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. ఇవన్నీ ఒకవేళ రైతు ఏర్పాటు చేసుకున్నట్లుతే వాటి సొమ్మును కూడా ప్రభుత్వమే నేరుగా రైతు ఖాతాలలో జమ చేస్తుం దన్నారు.

**ఖరీఫ్ 2024-25కనీస మద్దతు ధరల వివరాలు..**

ఖరీఫ్ 2024-25 కనీస మద్దతు ధర కింద సాధారణ రకం క్వింటా ధాన్యానం రూ.2300లు, 75 కేజీల ధాన్యానికి రూ.1725 లుబీ గ్రేడ్ ఏ రకం క్వింటా ధాన్యానం రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ.1740లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ధాన్యము కొనుగోలు చేసే సమయములో ప్రతి దశలోను రైతులు తమ చరవాణి(సెల్ ఫోన్) కి సందేశం పంపించడంతో పాటు ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించదలచిన తేది మరియు సమయంతో కూడిన కూపన్ రైతుకు అందజేయ బడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వము వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషించిడం జరుగుతుందని ఆయన అన్నారు. కనీస మద్దతు ధర పొందు టకు సంబదించి ధాన్యం ఈ క్రింది విధము గా నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉండాలి.. - మట్టి, రాళ్ళు, ఇసుక మొదలగు ఇతర వ్యర్ధ పదార్ధాలు - 1.0% గడ్డి, చెత్త, తప్పు, కలుపు విత్తనములు - 1.0% చెడి పోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం - 5.0% పరిపక్వ ము కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యపు గింజలు- 3.0% తక్కువ శ్రేణి ధాన్యం గింజలు లేక కేళీలు (ఎ గ్రేడు రకము కొనుగోలులో) - 6.0% - తేమ లేక నిమ్ము - 17.0% చెడిపోయిన, మొలకెత్తిన, పురుగుతున్న దాన్నం గింజలు - 4% మించరాదని జిల్లా పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం.దేవుల నాయక్ తెలిపారు.

# మనసున్న మారాజు.. మన జమాల్ ఖాన్





**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామంలో గత వర్షాలు మరియు వరదల కారణంగా జిల్లా పరిషత్ రోడ్డుకు భారీ ఎత్తున గండి పడడం జరిగింది అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న అధికారులు పట్టించుకోలేదు. ఈ విషయంపై ప్రముఖ ఆయుర్వేదిక్ వైద్యులు జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ కలిసి ముల్లూరు గ్రామస్తులు రోడ్డు సౌకర్యం కల్పించాలని మరమ్మత్తులు చేయించాలని విన్నవించడం జరిగింది దానికి స్పందించిన జమాల్ ఖాన్ తన ట్రస్టు ద్వారా మరమ్మత్తులు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు . శుక్రవారంయుద్ధ ప్రతిపాదన కింద గండిని పూడ్చి రోడ్డు సౌకర్యం కల్పించారు. దానితో గ్రామస్తులు జమల్కాన్ సేవ మరవలేనిదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైసీపీకి బీసీ నేత పంపన రాజీనామా



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కాకినాడ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పంపన రామకృష్ణ రాజీనామా చేశారు. శనివారం ఓ సంఘ భవనంలో తన రాజీనామాను రామకృష్ణ ప్రకటించారు. ఈ రాజీనామాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి పంపారు. గత 25 ఏళ్లుగా తను రాజకీయాల్లో ఉన్నానని కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగ అధ్యక్షుడుగా బాధ్యతలను నిర్వహించారన్నారు. అనంతరం వైసీపీ ఏర్పడిన దగ్గర్నుంచి క్రియాశీలంగా పనిచేసానని కొన్ని అనివార్య కారణాలవల్ల పదవికి, పార్టీకి రాజీనామా చేసినట్లు పంపన చెప్పారు. కాకినాడ రూరల్ వైసీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు ప్రవర్తన వల్లే రాజీనామా చేస్తున్నానన్నారు. రాష్ట్రస్థాయిలో తనకు ఒక పదవి వస్తుంటే దాన్ని కన్నబాబు అడ్డుకున్నారన్నారు. గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తకు ఇచ్చిన గౌరవం తనకు కన్నబాబు ఇవ్వకపోవడం వల్ల మనస్థాపంకు గురై రాజీనామా చేస్తున్నట్లు పంపన రామకృష్ణ తెలిపారు.

## రైతులు రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలి

**- శంఖవరం మండల తాహసిల్దార్ పోతురాజు**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రెవెన్యూ గ్రామ సభలను భూ సమస్యలున్న రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ ఎస్.పోతురాజు పిలుపును ఇచ్చారు. రైతుల రీ-సర్వే భూముల సమస్యలను వారి గ్రామాల్లోనే ప్రజల వద్దే పరిష్కరించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మండల రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో 19.10.2024 నుంచి 15.11.2024 వరకూ ఈ గ్రామ సభలను నిర్వహిస్తూ ఉన్నదని ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలం గౌరంపేట పంచాయతీ పరిధిలోని గౌరంపేట, మాంసంపల్లి, మాసంపల్లి గ్రామాలకు గౌరంపేట సచివాలయంలో శంఖవరం మండల రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రెవిన్యూ గ్రామ సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రైతులను ఉద్దేశించి తాహసిల్దార్ పోతురాజు మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త (ఎన్.డి.ఏ) ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొందరు రైతులు తమ భూ సమస్యలను కలెక్టర్, మండల గ్రీవెన్సుల్లో అర్జీలు సమర్పించు కున్నారనీ, అటువంటి సమస్యలను అన్నింటినీ పరిష్కరించు కోడానికి ఈ రెవిన్యూ గ్రామ సభలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. గతంలో గాని, భూముల రీ సర్వే తర్వాత గానీ భూమి సమస్యలు ఏర్పడి ఉండి ఉంటే వాటిని ఈ గ్రామ సభల్లో ఫిర్యాదుదారులు దరఖాస్తుల రూపంలో తమ దృష్టికి తీసుకు వస్తే... వాటిని స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాకల శివప్రసాద్, వీఆర్వో బందిలి సుబ్రహ్మణ్యం, గ్రామ సర్వేయర్, గ్రామ పెద్దలు, అర్జీదారులు హాజరు అయ్యారు.

## పల్లెల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే పంతం





**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** అన్ని రంగాల్లో పల్లెలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం పని చేస్తోందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) తెలిపారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండల పరిధిలోని కరప శివారు గ్రామమైన పేపకాయలపాలెం, పెనుగుదురు, నడకుదురు, గురజనాపల్లి, ఉప్పలంక పంచాయతీల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఇందుకు గానూ రూ.1.93 కోట్లుతో 6 పనులు ప్రారంభించారు. కరప శివారు పేపకాయలపాలెంలో గ్రామసర్పంచ్ సాదే ఆశాజ్యోతి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్లు, లింకురోడ్లు పనులు ప్రారంభిస్తున్నామన్నారు. మండల పరిధిలో రూ.3.53 కోట్ల తో సీసీ రోడ్లు. రూ.17 కోట్లతో లింకు రోడ్లు నిర్మించడం జరుగుతుందని ఇవ్వన్నీకూడా ప్రజలు తెలిపిన మేరకే ఆయా గ్రామాల్లో రోడ్లు వేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల రామచంద్రరావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పెంకే శ్రీనివాసబాబా, బండారు మురళి, దేవు వెంకటేశ్వరరావు, భోగిరెడ్డి గంగాధర్, భోగిరెడ్డి కొండబాబు, రెడ్డిపల్లి నారాయణరావు, భాస్కర్, తుమ్మలపల్లి మాచర్రావు, గంటా నాని బాబు, చీపురుపల్లి జయేంద్ర బాబు, మెండు గోవిందు, పబ్బినీడి వెంకట కృష్ణ, కర్నాసుల పుష్పరాజ్, పంపన కన్నారావు, పులపకూర శుభ మహేష్, పేపకాయల సత్తిబాబు, మద్దూరి స్వామి ఎంపీడీఓ ఎం. అనుపమ, డ్వామా ఏపీడీ వసంతమాధవి, ఏపీఓ ఈ వెంకటరమణ, ఈఓపీఆర్డీ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మోడెం వంశీని అభినందించిన భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్**



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టణంలోని సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మోడెం వంశీ అనే ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడిని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజిని కూడా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మోడెం వంశీ అనే నిరుపేద గిరిజన క్రీడాకారుడు మారుమూల గిరిజనప్రాంతం నుండి ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకాలు సాధించి, ఇండియాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. జామాయిల్ నర్సరీలో దినసరి కూలీగా వెళ్తున్న నిరుపేద గిరిజన యువకుడు మోడెం వంశీలోని ప్రతిభను గుర్తించి నేడు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడుగా తీర్చిదిద్దడంతో పాటు రెండు అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనేందుకు గాను, రాను పోను అయ్యే రవాణా ఖర్చులు సమకూర్చిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లాలోని మిగతా క్రీడా సంబంధిత అసోసియేషన్లు, క్రీడా సంఘాలు యువకులలో క్రీడా ప్రతిభను గుర్తించి శిక్షణ ఇప్పించి ముందుకు సాగే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణప్రసాద్, మహంతి వెంకట కృష్ణాజి (సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) పాల్గొన్నారు.

## పల్లె పండుగతోనే గ్రామాల అభివృద్ధి...!

- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్
- ఎటపాకలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన





**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎటపాక గ్రామపంచాయితీ పరిధిలోని గ్రామాల్లో శనివారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా టిడిపి ప్రభుత్వం గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. గత ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం వెనుకబడడమే కాకుండా అభివృద్ధిలో పదేళ్లు వెనుకకు వెళ్లిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు అన్ని పంచాయితీల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసి 13 వేల తీర్మానాలు ఆమోదించి రికార్డు సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి పద్మావతి, మాజీ జెడ్పీటీసీ గోడేటి రవికుమార్, ఐ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్, తెలుగు యువత నాయకులు పాటి సంపత్, మాదినేని వెంకటేశ్వర్లు, ముత్యాలు, రమేష్, పసుపులేటి రాంబాబు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 20 సూత్రాల అమలు అధ్యక్షులు
# లంకను అభినందించిన నీరుకొండ

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల అమలు అధ్యక్షులు లంక దివాకర్ ను భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో 20 సూత్రాల అమలు అధ్యక్షులుగా లంక దివాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి లంక దివాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేస్తూ పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించారు.



## గుడ్ కేర్ హెూమ్‌లో నల్లమిల్లి అభయ భారతి, విజయ చైతన్యల పుట్టినరోజు వేడుకలు

**- హెూమ్‌కు నిత్యావసర వస్తువులు, భోజనాలు అందజేత**

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజ మహేంద్రవరం స్థానిక వెంకటేశ్వర మార్కెట్ నకు చెందిన నల్లమిల్లి గోపాల కృష్ణ, దుర్గ దంపతుల కుమార్తె అభయ భారతి, విజయచైతన్యల పుట్టిన రోజు సందర్భంగా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం మరియు నిత్యావసర వస్తువులు, భోజనాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లమిల్లి గోపాలకృష్ణ, దుర్గ, రాజమండ్రి అలియన్స్ సహేలి క్లబ్ తరఫున గ్రంధి లలిత అరవిందం, విజయలక్ష్మిరెడ్డి, గ్రంధిమాధవి, లీలా నాగలక్ష్మి, ఉష, శారద, కావూరి వరలక్ష్మి, వృద్ధాశ్రమం యాజమాన్యులు కావూరి సురేష్ కుమార్, సిబ్బంది నరేష్, కృప తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యాన్ని సాధించడానికి ఏకాగ్రత, సాధన చాలా ముఖ్యం

**- విద్యార్థులు చదువులతో పాటు క్రీడలతో ఉన్నత స్థానాలకు వెళ్తారు - షూటర్ జస్పల్ రాణా లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని నేర్చుకోవాలి - మరింత ప్రతిభను చూపి ఎక్కువ పథకాలు సాధించాలి - ఏకాగ్రత, సాధన, తర్ఫీదుతో విజయాలు సాధ్యం - నాణ్యమైన విద్యతో వ్యక్తిత్వ వికాసానికి వీలుగా క్రీడలు - 68వ అంతర్ జిల్లాల రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ,డా. టికే విశ్వేశ్వరరెడ్డి**



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏకాగ్రత, సాధన, తర్ఫీదు ఉంటే ఏ రంగంలోనైనా విజయాలు సాధ్య మవుతాయని రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు.ఏపీ పాఠశాల విద్యా శాఖ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సంపత్ నగర్ లోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ లో 68వ ఏపీ అంతర్ జిల్లాల రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ 2024-25 ను శనివారం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభకు రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ టీ.కే.విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షత వహించారు.సభలో బలరామ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.13 జిల్లాల నుంచి తల్లి తండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను రైఫిల్ షూటింగ్ పోటీల కోసం ఇంత దూరం లోని రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ నకు పంపించడం అభినందనీయమని,ఆ మేరకు తల్లి తండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి పోటీలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.స్పోర్ట్స్ గేమ్స్ లో విజయం సాధిస్తే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. ఆ దిశగా అడుగులు వేసేందుకు సంకల్ప బలం చూపాలని కోరారు. మూడు రోజుల పాటు జరిగే ఈ రైఫిల్ టోర్నమెంట్ కు ఆతిథ్య మిచ్చిన రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ డాక్టర్ టీ.కే విశ్వేశ్వర రెడ్డిని ఆయన అభినందించారు. తూర్పు గోదావరి జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఎస్.ఆర్.కె.వి. స్వామి మాట్లాడుతూ ఈ రైఫిల్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల అండర్ 14,17,19 ఏళ్ల బాలురు, బాలికల విభాగంలో ఈనెల 19 నుంచి 21 వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.ఇక్కడ ఎంపికైన విజేతలు మధ్యప్రదేశ్, భోపాల్ లో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధిస్తారని చెప్పారు.అధ్యక్షత వహించిన డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ పిల్లలు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో రాణించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు.తమ రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ లో నాణ్యమైన విద్యతో వ్యక్తిత్వ వికాసానికి వీలుగా ఆర్చరీ,హార్స్ రైడింగ్, రైఫిల్ షూటింగ్, మార్షల్ ఆర్ట్స్ వంటి క్రీడలను ప్రవేశ పెట్టి క్రీడా రంగానికి ఊతమిస్తున్నామని పేర్కొన్నారు. తమ పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థి స్వీయ ప్రతిభతో



ఐఏఎస్, ఐపీఎస్ అయ్యేందుకు కంకణ బద్దులమై ఉన్నామని స్పష్టం చేశారు. లేత రెక్కల విద్యార్థుల భుజాలకు అరబస్తా పాఠ్యపుస్తకాలు భారం కాకుండా ఉండాలని,అందుకు వీలుగా ల్యాప్ టాప్,పెన్ డ్రైవ్ తో పాఠాలను సులభతరం చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు, క్రీడా సమాఖ్య సహాయ కార్యదర్శి రాధా కృష్ణ, ఉపవిద్యాశాఖాధికారి నారాయణ,రాజానగరం సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్, రాజమహేంద్రి ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ టీ. స్వరూప్ రెడ్డి, ప్రిన్సిపాల్ టి.వి.డి.చంద్రశేఖర్,సంపత్ నగర్ ఎంపీటీసీ సదానంద కిశోర్,కొత్తపల్లి రఘు, తిరుమల నాధుని నాని, చిన బాబు, నల్లా దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చతుర్థి పురోహిత స్మార్త విద్వత్ మహాసభలు
# జయప్రదం చేయండి : సీతారామశాస్త్రి

**- ఈ నెల 28న భీమవరంలో పురోహిత పరీక్షలు**



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్:** ఈ నెల 28వ తేదీన ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు బంకుపల్లి అంజనీ కుమారి శర్మ ఆధ్వర్యంలో భీమవరం ఆనంద్ ఫంక్షన్ హాల్ నందు చతుర్థి పురోహిత బ్రాహ్మణ స్మార్త విద్వాత్ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తూర్పుగోదావరి జిల్లా పురోహిత బ్రాహ్మణ సమైక్య అధ్యక్షులు మర్ల సీతారామశాస్త్రి (రాజా) తెలిపారు. శనివారం సీతారామశాస్త్రి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన భీమవరంలో రాష్ట్ర పురోహిత బ్రాహ్మణ సమైక్య ఆధ్వర్యంలో చతుర్థి పురోహిత స్మార్త విద్వాత్ మహాసభలు నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా భారీగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు లక్షల కుటుంబాలు పౌరోహిత్యాన్ని కులవృత్తిగా స్వీకరించి, జీవనం సాగిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పురోహిత బ్రాహ్మణులు వివరాలు సమైక్య వెబ్సైట్ ద్వారా సేకరిస్తామని ప్రస్తుతానికి 20వేల కుటుంబాలకు పైబడి వివరాలు సేకరించడం జరిగిందని వీరికి త్వరలో ఉచిత గుర్తింపు కార్డులు అందజేస్తామన్నారు. అదే రోజు మహాసభల తో పాటు అశ్వలాయణ, దాహ్య యణ, అపస్తంభ, బోధాయణ, వైఖానస, వాస్తు,జ్యోతిష్య, దుర్గా సప్త సుతిచండి వంటి పరీక్షలు నిర్వహించబడతాయని, ఉత్తీర్ణత అయిన వారికి రాష్ట్ర పురోహిత బ్రాహ్మణ సమైక్య ఆధ్వర్యంలో పట్టాలు అందజేయడం జరుగుతుందన్నారు. మహాసభలు జయప్రదం చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పరీక్షల్లో పాల్గొని పట్టాలు పొందాలని కోరుతున్నామన్నారు. మరిన్ని వివరాలకు ఈ క్రింద చరవాణి నెంబర్లు 89775 85888,98496 4439 ప్రదించవలసిందిగా తెలియజేశారు.

# సమానత్వపు బోధనే బౌద్ధ ధర్మం

**- ప్రజల మధ్య సౌభ్రాతృత్వం పెంచడమే బౌద్ధం లక్ష్యం - బౌద్ధంలో ప్రధానమైన అంశమే ధ్యానం - ప్రముఖ బౌద్ధ ప్రవచకులు బంతేజీ అనాలియా అభిభాషణ - ఘనంగా కఠిన చీవర ధాన కార్యక్రమం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ముక్తిని శాక్షాత్కారించు కోవడమే భారతీయ సనాతన ధర్మమని అది కాలానికీ సంభందించినది కాదని, నిర్వాణ సాధనే సనాతన ధర్మం లక్ష్యమని పూజ్య భంతే అనలయో అన్నారు.రాజమండ్రి శ్రీకన్య గ్రాండ్ లో నిర్వహించిన కఠిన చీవర ధాన వేడుకలో అనాలియో ముఖ్య అతిథిగా పాల్గొని ధమ్మ ప్రవచనం చేసారు . బౌద్ధం మనిషి కేంద్రంగా నిర్మితమైన దని,ధమ్మం మనస్సు కే అత్యంత ప్రాధన్యత నిచ్చి, మనస్సును జయించే విధంగా సాధన చేసి మనస్సును స్వాధీన పరుచు కొని, ఇంద్రియాలను అదుపు చేసుకోవాలని బౌద్ధం చెబుతుందనీ అనాలియో అన్నారు. పౌరులందరూ కులం మతం ప్రాంతీయ వాదాలకతీతంగా కలిసిమెలిసి జీవించడమే లక్ష్యంగా ఉండాలని అనాలియో పిలుపునిచ్చారు ఉభయగోదావరి జిల్లాలలో బౌద్ధ ధర్మ ప్రచారం అంబేద్కర్ నాటి నుండి ఎంతగానో బలపడిందని ఇప్పటికీ అనేక చోట్ల బుద్ధ విహార్ల నిర్మాణం ప్రవచన కార్యక్రమాలు జరుగుతున్నాయని అనాలియు అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాజమండ్రి అర్బన్ శాసన సభ్యులు




అదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ బౌద్ధ ధర్మం ఆచరణీయమైనదని అందరిలో సమానత్వం కోరిందని అన్నారు. రాజమండ్రి నగరంలో బుద్ధిని అతిపెద్ద విగ్రహం పెట్టడానికి, అలాగే ప్రార్ధన స్థలంగా బుద్ధ విహార్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. బుద్దిస్ట్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.సుబ్బారావు మాట్లాడుతూ వర్షావాసం,చీవర దానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బుద్ధిస్ట్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు నయనాల క్రిష్ణారావు, బుద్ధిస్ట్ కౌన్సిల్ కార్యనిర్వాహక సభ్యులు మద్రిబాబ్జి కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు,మాజీ కార్పొరేటర్లు పంతం కొండలరావు, మొకమాటి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్,స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు, ప్రముఖ వ్యాపారవేత్త కడియాల గోపాలకృష్ణ, విజయ్ ఛౌదరి, హితకారిని సమాజం మాజీ చైర్మన్ దాసి వెంకట రావు లతోపాటు పలువురు నగర ప్రముఖులు బంతేజీ కి చివర దానం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ బీసీ నాయకులు మార్గాని చంటిబాబు అత్తిలి రాజు, రేలంగి శేఖర్, సత్యనారాయణ,అనసూరి ఆదినారాయణ, జి.శ్రీనివాస్,కావూరి రంగబాబు, ఎం.లక్ష్మిపతి, కె.నరేంద్ర, ఏం వి ఆనంద్,డాక్టర్ కుంచే వెంకట రమణ,సురేష్ ,ఆనంద్ మాస్టారు, కొంకి రమేష్,మోహన్, ఎస్ విజయ్ కుమార్, వడ్డి శరత్ బాబు,విప్పర్తి రమేష్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## అభిరామ్ రాబోయే కాలానికి
# కాబోయే యువ నాయకుడు : బత్తుల

**- ఘనంగా పెందుర్తి అభిరామ్ జన్మదిన వేడుకలు**



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ తనయుడు పెందుర్తి అభిరామ్ రాబోయే కాలానికి కాబోయే యువ నాయకుడని రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ జోష్యం చెప్పారు. శనివారం కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మండపంలో బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో అభిరామ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, అభిరామ్ కు పూలమాలు వేసి సాల్వో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ 20 సంవత్సరాల పాటు పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తూ నియోజవర్గ ప్రజలకు విశిష్ట సేవలు అందించారన్నారు. అభిరామ్ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తెదేపా యువగళం నాయకుడు నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచి భవిష్యత్తులో శాసనసభకు వెళతానన్నారు. నిరుపేదలకు అభిరామ్ చేతుల మీదుగా దుప్పట్లు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు మింగి లక్ష్మీనారాయణ, తెలగంశెట్టి శ్రీనివాస్, రొంగల శ్రీనివాస్, గుత్తుర్తి రవి, కొయ్యే సామ్యూల్, బదిరెడ్డి దొర, కర్రీ వీర గణేష్, ముంద్రు గాంధీ, డాక్టర్ అడపా శ్రీనివ పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ సేవా పురస్కారానికి
# ఎంపికైన డాక్టర్ పెంటగట్ల మణికుమార్




**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** హెల్ప్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం శుభసందర్భంగా మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి అందులో భాగంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జాతీయ సేవా పురస్కారం – 2024 కి తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం కోండగుంటూరు గ్రామానికి చెందిన మణి అన్న బ్లడ్ ఆర్మీ సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పెంటగట్ల మణికుమార్ ను ఎంపిక చేయటం జరిగింది.నన్ను నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ అవార్డు కి ఎంపిక చేసిన కంచర్ల హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ బుల్లిబాబుకు ప్రత్యేకమైన ధన్యవాదములు.. డాక్టర్ పెంటగట్ల మణికుమార్‌కు ఈ అవార్డు రావడం వల్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీసీ రోడ్లు..డ్రైనేజీలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**చాగల్లు (తూర్పు గోదావరి), విశ్వం వాయిస్ న్యూస్:** పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా శనివారం కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు చాగల్లు మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో మంజూరు కాబడిన 84 లక్ష రూపాయలతో సి సి రోడ్లు డ్రైనేజీలు శంకుస్థాపన శనివారం నిర్వహించారు. రూ.46 లక్షలతో సీసీ రోడ్లు, రూ.38 లక్షలతో డ్రైనేజీలు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## నియోజకవర్గంలో యువ నాయకుడు
# పెందుర్తి అభిరామ్ పుట్టినరోజు వేడుకలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తనయుడు కూటమి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ జన్మదిన వేడుకలు ఇనుగంటివారి పేట గ్రామం శ్రీ శిరిడి సాయి కళ్యాణ మండపం నందు శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భారీ కేకును అభిరామ్ కట్ చేసి కూటమి నాయకులకు అందించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ మరియు రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, పెందుర్తి అభిరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెందుర్తి అభిమానులు తీన్మార్ డబ్బులను, భాజా భజంత్రీలను,భారీ మందుగుండును ఏర్పాటు చేశారు. పెందుర్తి అభిరామ్‌కు మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,పెందుర్తి అభిమానులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పుష్పగుచ్చాలు, మొక్కలు అందించి వేద పండితుల నడుమ ప్రత్యేక ఆశీర్వచనాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు,అభిమానులను యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ ఆప్యాయంగా పలకరించారు. భవిష్యత్తు తరాలకు బాటచూపే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ చూపే మార్గంలోనే పయనిస్తానని పెందుర్తి అభిరామ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాజానగరం నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా అభి తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో పెందుర్తి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మింగి లక్ష్మీనారాయణ,గద్దే సురేష్,పెందుర్తి బుజ్జి,బుల్లి శ్రీను,కాంద్రు శ్రీను, మద్దాల ప్రేమ్,తదితర సీతానగరం మండల కూటమి నాయకులు,పెందుర్తి అభిమానులు పాల్గొన్నారు.

## లాలాచెరువు హెూసింగ్ బోర్డు కాలనీలో
# ఘనంగా పల్లె పండుగ

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం మండలం హెూసింగ్ బోర్డు కాలనీలో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజానగరం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, బత్తుల వెంకటలక్ష్మి ఘనంగా ప్రారంభించారు. పల్లె పండుగ కార్యక్రమానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి పనులు, సిసి డ్రైన్ మరమ్మత్తులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగు దేశం, బిజెపి పార్టీ నాయకులతో పాటు ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.

# డేట్ బిల్లు సగం మాత్రమే పే చేస్తా..!



యూనివర్సిల్ స్టార్ కమల్ హాసన్ నట వారసురాలు శృతి హాసన్. కెరీర్ ఆరంభంలో ఒడిదొడుకులు ఎదుర్కొన్నా పవన్ కళ్యాణ్ తో నటించిన గబ్బర్ సింగ్ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో కమర్షియల్‌గా నిలదొక్కుకుంది. అప్పటి నుంచి వరుసగా సినిమాలు వస్తూనే ఉన్నాయి. సక్సెస్ ఫ్లాప్ అని చూడకుండా, సినిమాలో తన పాత్ర పరిధి అనేది చూసుకోకుండా వచ్చిన ప్రతి ఒక్క ఛాన్స్ ను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేసే ఈ అమ్మడు ప్రస్తుతం తన తండ్రి వయసు ఉండే రజనీకాంత్ మూవీ కూలీలో నటిస్తున్న విషయం తెల్సిందే. కూలీలో శృతి హాసన్ పాత్ర ఏంటా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కూలీ సిని మాతో పాటు తెలుగులో అడవి శేష్ తో కలిసి డెకాయిట్ అనే విభిన్నమైన ప్రేమ కథ చిత్రంలో నటిస్తోంది. ఆ సినిమా నుంచి వచ్చిన గ్లిమ్స్ వీడియో సినిమాపై అంచనాలను ఆకాశానికి పెంచేలా చేసింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి నటన ప్రతిభ, మంచి ఫిజిక్ ఉండటం వల్ల శృతి హాసన్ కి రెగ్యులర్‌గా సినిమాల్లో ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. మరో వైపు ఈమె తన ప్రేమ కథల వల్ల రెగ్యులర్‌గా వార్తల్లో ఉంటూనే ఉంది. ఇప్పటికే ఇద్దరితో ప్రేమలో పడ్డ ఈమె రెగ్యులర్‌గా స్నేహితులతో డేట్ కి వెళ్లడం జరుగుతుందట. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో డేట్ గురించి శృతి హాసన్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షి స్తున్నాయి. శృతి హాసన్ ఆ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... స్నేహితులతో డేట్ కి వెళ్లిన సమయంలో బిల్ నేను పే చేస్తాను. వారిపై ఉండే ప్రేమ, అభిమానంను నేను బిల్లు పే చేయడం ద్వారా చూపిస్తూ ఉంటాను. అయితే వారు మళ్లీ మళ్లీ నాతోనే బిల్ పే చేయిస్తే ఎలా. మూడు నెలల తర్వాత నేను బిల్లు కట్టాలంటే ఎలా అంటూ శృతి హాసన్ అసహనం వ్యక్తం చేస్తుంది. అందుకే కొన్నాళ్ల తర్వాత డేట్ బిల్లును షేర్ చేయడం ప్రారం భించాను. ఇప్పుడు నేను డేట్ కి వెళ్తే సంగం బిల్లు మాత్రమే నేను పే చేస్తాను. మిగిలిన సగం బిల్లును ఎదుటి వ్యక్తితో పే చేయిస్తాను అన్నట్లు శృతి హాసన్ చెప్పుకొచ్చింది. ఒక్కో సినిమాకు కోట్ల రూపాయల పారి తోషికం తీసుకుంటారు, స్నేహి తులతో వెళ్లిన డేట్ కి బిల్లు సగం పే చేయడం ఏంటి మేడం అంటూ కొందరు కామెంట్ చేస్తే, ప్రతి విషయంలోనూ ఇంత క్లారిటీగా ఉండటం మంచి విషయం అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# సినీ వాయిస్



## ఎన్టీఆర్ మూవీ టైటిల్ 'యుద్ధ భూమి'

ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కొరటాల శివ దర్శక త్వంలో రూపొందిన ఆ సిని మాలో జాన్వీ కపూర్ తో రొమాన్స్ చేసి మెప్పించాడు. రెండు విభిన్న పాత్రల్లో నటించడం ద్వారా ఎన్టీఆర్ మరోసారి తన నట విశ్వరూపం ను చూపించే అవకాశం దక్కింది. దేవర సినిమాకు బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు అయ్యాయి. దాదాపు రూ.500 కోట్లకు పైగా వసూళ్లు నమోదు కావడంతో అన్ని ఏరియాల్లోనూ బ్రేక్ ఈవెన్ నమోదు అయినట్లుగా సమాచారం అందుతోంది. దేవర సినిమా తర్వాత ఎన్టీఆర్ 'వార్ 2' సినిమా షూటింగ్ కు జాయిన్ అయిన విషయం తెల్సిందే. ప్రస్తుతం ముంబైలో వార్ 2 సినిమా షూటింగ్ జరుగుతోంది. బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ లో ఎన్టీఆర్ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నాడు అంటున్నారు. ఆ విషయం పక్కన పెడితే వార్ 2 టైటిల్ తోనే హిందీలో విడుదల అవ్వబోతున్న ఈ సినిమాను తెలుగు లో మాత్రం యుద్ధ భూమి అనే టైటిల్ తో రిలీజ్ చేయబోతున్నారట. వార్ 2 అనే టైటిల్ ను కంటిన్యూ చేస్తూ యుద్ధ భూమి అనే పదంను ట్యాగ్ గా పెట్టే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి యుద్ధ భూమి టైటిల్ ను ఎన్టీఆర్ కోసం మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని బాలీవుడ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఎన్టీఆర్ చాలా పవర్ ఫుల్ పాత్రలో వార్ 2 లో కనిపించబోతున్నాడు. అంతే కాకుండా సినిమాలో ఎన్టీఆర్ లుక్ సైతం చాలా ఎనర్జిటిక్ గా ఉంటుందని తెలుస్తోంది. కెరీర్ ఆరంభం నుంచి ఎన్టీఆర్ విభిన్న చిత్రాలను చేయడం ద్వారా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నాడు. ఇప్పుడు వార్ 2 : యుద్ధ భూమి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో బాలీవుడ్ ప్రేక్షకులు సైతం ఎన్టీఆర్ నటనకు సర్‌ప్రైజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ లో రూపొందుతున్న ఈ భారీ స్పై థ్రిల్లర్ వచ్చే ఏడాది ఆగస్టు లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. వార్ 2 తర్వాత ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమాను చేయబోతున్నాడు.
ఆ సినిమాకి సంబంధించిన అధికారిక ప్రకటన ఇప్పటికే వచ్చింది. షూటింగ్ వచ్చే ఏడాది ప్రథమార్థంలోనే ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఎన్టీఆర్ వార్ 2 ను వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరి వరకు పూర్తి చేస్తాడని తెలుస్తోంది. ఎన్టీఆర్ ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరూ చాలా ఆసక్తిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేయబోతున్న సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. కేజీఎఫ్, సలార్ వంటి సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేయబోతున్న సినిమా ఎన్టీఆర్ తో కావడం తో సహజంగానే అంచనాలు ఆకాశానికి తాకే అవకాశాలు ఉన్నాయి.

## కత్రినా కైఫ్ దిల్ గులాబి లుక్ వారెవ్వా



మల్లీశ్వరిగా ఎప్పటికీ తెలుగు వారి హృదయాల్లో నిలిచి ఉంది కత్రినా కైఫ్. ఈ భామ బాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా తన హోదాను కొన సాగిస్తోంది. ఇటీవల భారీ యాక్షన్ చిత్రాల్లో అద్భుతమైన స్టంట్స్ తో రక్తి కట్టిస్తున్న కత్రిన చివరిగా 'మెర్రీ క్రిస్మస్'లో కనిపించింది. శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విజయ్ సేతుపతితో పాటు మారియా పాత్రలో కత్రిన నటించారు. మిస్టరీ థ్రిల్లర్ కాన్సెప్ట్ తో రూపొందించిన ఈ చిత్రం మంచి ఆదరణ పొందింది. విమర్శకులు కత్రిన నటనను, క్రిస్మస్ ఈవ్ నాడు సాగే గ్రిప్పింగ్ కథాంశాన్ని ప్రశంసించారు. 2023లో సల్మాన్ ఖాన్ సరసన 'టైగర్ 3'లో కనిపించింది. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్, హృతిక్ అతిథి పాత్రలు పోషించారు. కానీ ఇది ఆశించిన విజయం సాధించలేదు. అదంతా అటుంచితే కత్రిన తదుపరి ఏ చిత్రంలో నటిస్తోంది? ఖఅన్నదానికి సరైన జవాబు లేదు. కానీ సోషల్ మీడియాల్లో నిరంతరం తన అభిమానులకు ట్రీట్ కొనసాగిస్తూనే ఉంది. శుక్రవారం కొన్ని మంత్రముగ్దులను చేసే ఫోటోగ్రాఫ్స్ తో అభిమానులను అలరించింది. వీటిలో క్రీమ్-కలర్ దుస్తుల్లో కత్రిన ఎంతో అందంగా కనిపిస్తోంది. దిల్ గులాబి (గులాబీ ఎమోజి) అని ఈ పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చింది. కత్రినా ఒక స్టేట్‌మెంట్ రింగ్ - చెవిపోగులతో రూపాన్ని యాక్సెసరైజ్ చేసింది. కత్రిన ధరించిన ఈ డ్రెస్ ఖరీదు రూ. 1,72,818. సొగసైన డ్రెప్డ్ ఫ్లోరల్ సిల్క్ మ్యాక్సీ డ్రెస్ ఇది. అద్భుతమైన దుస్తులు దాని గులాబీ రేకులు కేప్ స్లీవ్‌ల కారణంగా షోస్టాపర్‌గా నిలిచాయి.

# క్రీడా వాయిస్

## ఐపీఎల్ మెగా వేలం ముహూర్తం..
## ఫ్రాంచైజీల రిటెన్షన్ జాబితా



ఈ ఏడాది మెగా వేలంలో ఫ్రాంచైజీలు ఎందరిని రిటైన్ చేసుకోవచ్చు అనేదానిపై ఇప్పటికే స్పష్టత ఇచ్చింది బీసీసీఐ. ఒక ఏడాది మినీ వేలం.. మరో ఏడాది మెగా వేలం.. ఇదీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) విధానం.. నిరుడు మినీ వేలం జరిగింది. ఇందులో ఆస్ట్రేలియా క్రికెటర్లు, పేసర్లు మిచెల్ స్టార్క (రూ.25 కోట్లు), కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ (రూ.20 కోట్లు) సొమ్ములు చేసుకున్నారు. మరి ఇప్పుడు మెగా వేలం ముంగిట ఏం జరగనుంది అనే ఆసక్తి కలుగుతోంది. ఎందుకంటే.. నిరుటి కంటే ఈ ఏడాది క్రికెటర్లకు అత్యధిక ధర పలికే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. అదే ఆ దేశ క్రికెట్ టీమ్ ప్రత్యేకత రిటైనింగ్ రూల్స్ ఈ ఏడాది మెగా వేలంలో ఫ్రాంచైజీలు ఎందరిని రిటైన్ చేసుకోవచ్చు అనేదానిపై ఇప్పటికే స్పష్టత ఇచ్చింది బీసీసీఐ. ఇక మెగా వేలం వచ్చే నెలలో జరగనుంది. ఒక్కో ఫ్రాంఛైజీ ఆరుగురు ఆటగాళ్లను అట్టిపెట్టుకోవచ్చు. ఒక రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) ఆప్షన్ కూడా ఇందులో ఉంది. అయితే, ఏ ఫ్రాంచైజీ ఎవరెవరిని రిటైన్ చేసుకుంటుంది?, ఎవరిని మెగా వేలానికి వదిలేస్తుంది? అనేదానిపై చిక్కుముడులు వీడుతున్నాయి. సమయం లేదు మిత్రమా? తాము ఎవరిని రిటైన్ చేసుకుంటుందన్నదీ ఫ్రాంచైజీలు ఈ నెల 31లోగా బీసీసీఐకి తెలియజేయాలి. అంటే మరొక రెండు వారాల సమయం కూడా లేదు. అందుకనే ఫ్రాంచైజీలు కసరత్తును ముమ్మరం చేశాయి. ఈలోగానే రిటెన్షన్ల జాబితా ఇదేనంటూ సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్ అవుతోంది. అందులో 10 ఫ్రాంచైజీలకు చెందిన రిటెన్షన్ ఆటగాళ్ల పేర్లున్నాయి. ఫ్రాంచైజీల వారీగా రిటెన్షన్ వీరినే ముంబై ఇండియన్స్: రోహిత్, బుమ్రా, సూర్యతో పాటు కెప్టెన్ హార్దిక్ పాండ్యా. చెన్నై సూపర్ కింగ్స్: జడేజా, రుతురాజ్, దూబే, ధోనీ కోల్ కతా నైట్ రైడర్స్: శ్రేయస్ అయ్యర్, సునీల్ నరైన్, ఆండ్రీ రసెల్ ఢిల్లీ క్యాపిటల్స్: రిషభ్ పంత్, అక్సర్ పటేల్, జేక్ ఫ్రేజర్, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పంజాబ్ కింగ్స్ అర్షదీప్. లక్నో సూపర్ జెయింట్స్ : నికొలస్ పూరన్, మయాంక్ యాదవ్, ఆయుష్ బదోని, మోహిసిన్ ఖాన్ గుజరాత్ టైటాన్స్: శుబ్ మన్ గిల్, రషీద్ ఖాన్ సన్ రైజర్స్ హైదరాబాద్: ప్యాట్ కమ్మిన్స్, అభిషేక్ శర్మ, క్లాసెన్ రాజస్థాన్ రాయల్స్: సంజూ శాంసన్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు: విరాట్ కోహ్లి, డుప్లెసిస్, మొహమ్మద్ సిరాజ్.

# సర్ఫరాజ్ ఖాన్ తొలి సెంచరీ



భారత యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ సెంచరీ బాదేశాడు. కివీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 110 బంతుల్లోనే ఈ మార్క్‌ను తాకాడు. ఇది అతడి కెరీర్‌లో తొలి అంతర్జాతీయ సెంచరీ. నాలుగో టెస్టులోనే శతకం పూర్తి చేయడం విశేషం. ఓవర్‌నైట్ 70 పరుగులతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సర్ఫరాజ్ ఏదశలోనూ తడబాటుకు గురి కాలేదు. చూడచక్కని షాట్లతో అలరించాడు. ఆఫ్‌సైడ్ లేట్ కట్టర్లతో బౌండరీలు రాబట్టాడు. రిషభ్ పంత్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 402 పరుగులు చేయగా.. భారత్ 46 రన్స్‌కే ఆలౌటైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 356 పరుగులు వెనుకబడి రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన భారత్‌కు ఓపెనర్లు మంచి ఆరంభం ఇచ్చారు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ (70)తో కలిసి సర్ఫరాజ్ ఖాన్ దూకుడుగా ఆడాడు. కివీస్ పేస్, స్పిన్‌ను దీటుగా ఎదుర్కొంటూ సెంచరీ సాధించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఆడటం తీవ్ర ఒత్తిడితో కూడుకున్నదే. అయినాసరే ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్ఫరాజ్ పరుగులు రాబట్టడం విశేషం.
పంత్ వచ్చేశాడు.. నిలకడగా ఆడేస్తున్నాడు
రెండో రోజు వికెట్ కీపింగ్ చేస్తుండగా.. మోకాలిపై నేరుగా బంతి పడటంతో నొప్పితో మైదానం వీడిన రిషభ్ పంత్ మూడో రోజు కీపింగ్ చేయలేదు. కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వస్తాడా? లేదా? అనేది సందిగ్ధత నెలకొంది. కానీ, నిన్న మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రాక్టీస్ చేస్తున్నట్లుగా కనిపించాడు. దీంతో నాలుగో రోజు సర్ఫరాజ్‌తో కలిసి క్రీజ్‌లోకి పంత్ రావడంతో అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. వీరిద్దరూ ఇప్పటికే హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నిర్మించారు. అయితే, ఇన్నింగ్స్ 56వ ఓవర్‌లో రనౌట్ అయ్యే ప్రమాదం నుంచి పంత్ బయటపడ్డాడు. రెండో పరుగు కోసం వస్తున్న పంత్‌ను వద్దని వారించే క్రమంలో సర్ఫరాజ్ పడిన పాట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఇలాగే కొనసాగితే ఆ మ్యాచ్‌లకు క్రేజ్ ఉండదన్న గంభీర్

ఇటీవల కాలంలో పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ఘోర పరాభవాలు ఎదురైన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోవడంతో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇక ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసినా ఓటమి తప్పలేదు. దీంతో రెండో టెస్టుకు జట్టులో భారీ మార్పులు చేసింది. స్టార్ ప్లేయర్లు బాబర్ అజామ్, షహీన్ అఫ్రిది లేకుండానే బరిలోకి దిగి.. అద్భుత విజయం సాధించింది. సెలక్షన్ కమిటీని కూడా పాక్ క్రికెట్ బోర్డు ప్రక్షాళన చేసింది. ఈ నేపథ్యంలో బాబర్, షహీన్‌ను పక్కన పెట్టినప్పుడు విమర్శలు చేసిన వారే.. ఇంగ్లండ్‌పై విజయం సాధించడంతో సెలక్టర్లపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తాజాగా ఆ సెలక్షన్ కమిటీలోని సభ్యుడు, మాజీ పేసర్ అకిబ్ జావెద్



గతంలో భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో సంభాషణను గుర్తు చేసుకున్నాడు. అద్భుతమైన క్రికెటర్లు ఉన్న పాక్ టీమ్ ఇలా కావడానికి కారణాలు ఏంటో అన్వేషించాలని సూచించినట్లు అకిబ్ వెల్లడించాడు.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- కెరీర్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com